



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం


ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 38 | శుక్రవారం 19 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 38 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 FRIDAY SEPTEMBER 2025 PAGES : 8 Rs :2-00


### ఆర్థిక ఇబ్బందులు వచ్చినా..

## దేశం, రాష్ట్రమే ముఖ్యం: సీఎం చంద్రబాబు



అమరావతి: జీఎస్టీ అమలు.. గేమ్ ఛేంజర్‌గా మారిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. "జీఎస్టీ రెండోతరం సంస్కరణలు తీసుకొచ్చారు.. సంస్కరణలకు నేను ఎప్పుడూ ముందుంటాను. అభివృద్ధి జరిగితే సంపద సృష్టితో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తేనే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుంది. సంపద సృష్టించని వారికి సంక్షేమం ఇచ్చే అధికారం లేదు. అప్పులు చేసి సంక్షేమం ఇవ్వడం సరికాదనేది నా నమ్మకం. ఆర్థిక ఇబ్బందులు వచ్చినా.. దేశం, రాష్ట్రమే ముఖ్యం. దీర్ఘకాల సంస్కరణలను దృష్టిలో పెట్టుకుని చూడాలి. గతంలో 4 టైర్ (5, 12, 18, 28 శాతం) పన్నుల వ్యవస్థ ఉండేది. ఒకే ఉత్పత్తికి సంబంధించి అనుబంధ ఉత్పత్తులు వస్తే పన్నులు మార్చేవారు. పన్నుల విధానంలో 2 శ్లాబులు (5, 18శాతం) ఉంచి సరళతరం చేశారు. ఈసారి అన్ని పండుగలు ఘనంగా జరుపుకొనే అవకాశం ఉంది. ప్రధాని మోదీ సంస్కరణలతో పరోక్ష పన్ను చెల్లింపుదారులు 132శాతం పెరిగారు. 2017లో 65లక్షల మంది ఉంటే.. ప్రస్తుతం 1.51 కోట్ల మంది ఉన్నారు. జీఎస్టీ రిసిప్ట్‌ల ద్వారా 2018లో రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వస్తే.. ప్రస్తుతం 22.08లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. జీఎస్టీ సంస్కరణలు పేదల జీవితాలపై ప్రభావం చూపుతాయి. 'వన్ నేషన్–వన్ విజన్' నినాదంతో ముందుకెళ్లాలి. డబుల్ ఇంజిన్ గ్రోత్ సాధించే దేశంగా భారత్ ఎదుగుతుంది. కొత్త పన్నులతో వినియోగం పెరిగి ఆర్థిక వ్యవస్థకు రూ.2లక్షల కోట్లు సమకూరుతుంది" అని సీఎం వివరించారు.

### విపక్షాలకు అవకాశమిస్తే..

## చొరబాటుదారులతో బిహార్ నిండిపోతుంది: అమిత్ షా



న్యూఢిల్లీ : ఓట్ల చోరీ అంటూ 'ఇండియా' కూటమి తప్పుడు ఆరోపణలు చేస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. భాజపా అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తుందని గతంలో ఇదే తరహా దుష్ప్రచారం చేసిందన్నారు. బిహార్‌లోని డెహరీ ఆన్ సోన్‌లో పార్టీ శ్రేణులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ మేరకు మాట్లాడారు. బంగ్లాదేశీ చొరబాటుదారులను రక్షించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఇటీవల రాహుల్ గాంధీ యాత్ర నిర్వహించారని ఆరోపించారు. ఒకవేళ ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. రాష్ట్రమంతా చొరబాటుదారులతో నిండిపోతుందని వ్యాఖ్యానించారు. "బంగ్లాదేశ్ నుంచి వచ్చిన చొరబాటుదారులను రక్షించడమే రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర' ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ.. 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే బిహార్ చొరబాటుదారులతో నిండిపోతుందని చెప్పండి. అదేవిధంగా 'ఓట్ల చోరీ' అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేయడానికి భాజపా యత్నిస్తుందని గతంలో ఇదే తరహా ఆరోపణలు చేశారు. కానీ.. అలాంటిదేమీ జరగలేదు కదా" అని కాషాయ శ్రేణులను ఉద్దేశించి అమిత్ షా పేర్కొన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యం లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు అమిత్ షా ఈ పర్యటన చేపట్టారు. మగధ–శాహాబాద్ ప్రాంతంలోని 10 జిల్లాల నేతలతో సమావేశమయ్యారు. 2020 అసెంబ్లీ ఎన్నికలు, గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ ఎన్డీయే పనితీరు అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అంతకుముందు సీఎం నీతీశ్ కుమార్ పాట్నాలో అమిత్ షాను కలిశారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని ఇటీవల ప్రధాని మోదీ సమక్షంలో నీతీశ్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## కుంటిసాకులతో వైకాపా సభ్యులు సభకు రావడం లేదు



అమరావతి: యూరియా సహా అన్ని సమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏపీ వ్యవసా యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైకాపా నేతలు ఇకనైనా తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు మంత్రితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మీడియాతో మాట్లాడారు. అవినీతి బయటపడుతుందనే కుంటిసాకులతో వైకాపా సభ్యులు సభకు రావడం లేదని అచ్చెన్నాయుడు విమర్శించారు. ప్రజలు ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే దాన్ని సాకుగా చూపుతారా? అని నిలదీశా రు. అవినీతి, అక్రమాలు బయటకు వస్తున్నందునే జగన్ అసెంబ్లీకి రావడం లేదని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని సొంత మీడియాతో మాట్లాడుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేతగా కూడా జగన్ పనికిరారని ప్రజలు ఆయన్ను పక్కన పెట్టారన్నారు. అన్ని సమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ప్రతిపక్ష హోదా లేదనే నెపంతో అసెంబ్లీకి రాకపోవడం సరికాదని చెప్పారు. యూరియా కొరత లేకుండా రైతులను ఆదుకున్నామన్నారు. మెడికల్ కాలేజీల కోసం గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. వైకాపా దుష్ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. వైకాపా అరాచకాలకు ప్రజలు విసుగుచెంది ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని మరో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా అన్నారు. ప్రజలు జవాబుదారీతనంగా ఉండాలన్న అవగాహన లేకపోవడం శోచనీయమని చెప్పారు. అసత్య ప్రచారా లతో ఎంతకాలం ప్రజలను మోసం చేస్తారని ప్రశ్నిం చారు. తప్పులను సమర్థించుకునేందుకు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా? అని నిలదీశారు.

## ఏపీలో ఇళ్ల పట్టాల రద్దుపై జగన్ ఫైర్..!

### ఆందోళనలకు పిలుపు..!



అమరావతి: ఏపీలో ఇళ్ల పట్టాల రద్దుకు జరుగుతున్న ప్రయత్నాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ లో సుదీర్ఘ ట్వీట్ పెట్టారు. ఇందులో సీఎం చంద్రబాబును ఉద్దేశించి... మీకు అధికారం ఇచ్చింది పేదలపై కత్తికట్టడానికా? వారి సొంతింటి కలలను నాశనం చేయడానికా? మీది పేదలకు ఏదైనా ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి అందుతున్నవాటిని తీసివేసే రద్దుల ప్రభుత్వం అని, మీరు పేదల వ్యతిరేకి అని మరోసారి నిరూపణ అయ్యిందని జగన్ ఫైర్ అయ్యారు. పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసిమరీ ఇచ్చిన ఇళ్లస్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? అక్కచెల్లెమ్మల ఉసురు పోసుకుంటారా? తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. చంద్రబాబు హయాంలో ఇళ్ల పట్టాలూ ఇవ్వక, ఇళ్లూ కట్టించక పేదలు ఎంతోమంది నిరాశ్రయులుగా మిగిలిపోయారని, కాని తాము వారి సొంతింటి కలను నిజం చేసేలా "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం కింద 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. ఇందులో వాటి కొనుగోలుకే రూ.11,871 కోట్లు ఖర్చుచేశామని జగన్ గుర్తుచేశారు. తమ ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాల విలువ మార్కెట్ రేట్లతో చూస్తే రూ.1.5లక్షల కోట్లపైమాటేనన్నారు. ఇంటిపట్టా విలువే ఒక్కోచోట రూ. 2.5 లక్షల నుంచి రూ.10లక్షలు–రూ.15లక్షల వరకూ ఉందన్నారు. ఇళ్లపట్టాలకోసం, ఇళ్లకోసం ధర్నాలు, ఆందోళనలు తమ ఐదేళ్ల కాలంలో కనిపించకపోవడమే తమ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. మరి చంద్రబాబు.. మీ జీవితకాలంలో ఎప్పుడైనా ఇలాంటి మంచి పని చేశారా? మీరు చేయకపోగా, మేం చేపట్టిన కార్యక్రమాన్ని బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల్సిందిపోయి ఇప్పుడు అన్నింటినీ నాశనం చేస్తున్నారని జగన్ విమర్శించారు. మా హయాంలో మేం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని శాంక్షన్ చేయించి, మొదలుపెట్టడం ద్వారా ఏకంగా 17,005 కాలనీలు ఏర్పడ్డాయి. కోవిడ్‌లాంటి సంక్షోభాలను ఎదుర్కొంటూ అనతి కాలంలోనే ఇందులో 9 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేశాం. అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించాం. చంద్రబాబుగారూ మీ జీవితంలో ఎప్పుడైనా ఇలా చేయగలిగారా? అలా చేయకపోగా ఇప్పుడు మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపేశారు? ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదంటారా? తమ హయాంలో "పేదలకు ఇళ్లు" కార్యక్రమం ముందుకు వెళ్లకూడదని మీరు చేయని పన్నాగంలేదన్నారు. మీ పార్టీ నాయకుల ద్వారా మీరు కోర్టులో కేసులు వేయించారని, అమరావతిలో 50వేల పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్లపట్టాలు ఇస్తే, సామాజిక అసమతుల్యత వస్తుందని కోర్టుల్లో వాదించి స్టేలు తేవడమే కాకుండా, అధికారంలోకి రాగానే కర్కశంగా వ్యవహరించి ఇచ్చిన ఆ పట్టాలను రద్దుచేసి విజయవాడ, గుంటూరు నగరాల్లోని పేదలకు తీరని ద్రోహం చేశారన్నారు. మరి మీరు చేసింది ద్రోహం కాదా? పేద కుటుంబాలమీద మీరు కక్ష తీర్చుకోవడం లేదా? అని ప్రశ్నించారు. ఈ 16–17 నెలల కాలంలో పేదలకు ఇళ్ల విషయంలో మీ పనితీరు చూస్తే సున్నా అన్నారు. మీరు అధికారంలోకి వస్తే మాకు మించి ఇస్తామన్నారు. కాని, ఇప్పటివరకూ ఒక్క ఎకరం గుర్తించలేదు, ఒక్క ఎకరం కొనలేదు. ఏ ఒక్కరికీ పట్టాకూడా ఇవ్వలేదు. ఎవ్వరికీ ఇల్లుకూడా ఇవ్వలేదన్నారు. పైగా ఇప్పుడు ఇచ్చిన వాటిని లాక్కునే దిక్కుమాలిన పనులు చేస్తున్నారన్నారు. ఇంత చెత్తగా పరిపాలిస్తూ మరోవైపు పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలను లాక్కుంటున్నారన్నారు. దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పేదలకొరకు అవసరమైతే దీనిపై న్యాయపోరాటాలు చేస్తామని, వారికి అండగా నిలబడతామని తెలిపారు. ధర్నాలు, నిరసనలు, ఆందోళనలకు సిద్ధం కావాల్సిందిగా కేడర్‌కు పిలుపునిచ్చారు.

## ఇక విమాన ప్రయాణం సామాన్యుడి సొంతం

- ➪ 11 ఏళ్లలో 11 కోట్ల నుంచి 25 కోట్లకు పెరిగిన విమాన ప్రయాణికులు
- ➪ దేశవ్యాప్తంగా 'యాత్రి సేవా దివస్ 2025'ను ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు
- ➪ విమానయానం ఉన్నత వర్గాల నుంచి సామాన్యులకు చేరిందని వెల్లడి
- ➪ త్వరలోనే అన్ని విమానాశ్రయాల్లో వైఫై సదుపాయం కల్పిస్తామని హామీ
- ➪ ఉడాన్ పథకంతో విమాన ప్రయాణం మరింత అందుబాటులోకి వచ్చిందన్న మంత్రి



అమరావతి: దేశ విమానయాన రంగం గత 11 ఏళ్లలో అద్భుతమైన వృద్ధిని సాధించిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. 2014లో కేవలం 11 కోట్లుగా ఉన్న విమాన ప్రయాణికుల సంఖ్య, 2025 నాటికి 25 కోట్లకు చేరిందని ఆయన వెల్లడించారు. ఇది విమానయాన రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. యూపీలోని ఘజియాబాద్, హిండన్ విమానాశ్రయంలో దేశవ్యాప్త 'యాత్రి సేవా దివస్ 2025' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రయాణికులకు ప్రపంచస్థాయి సేవలు, అత్యుత్తమ ప్రయాణ అనుభూతిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "గత 11 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి 'ప్రధాన సేవకుడిగా' పాలన స్వరూపాన్నే మార్చేశారు. ప్రజాసేవకే పెద్దపీట వేశారు. ఆయన స్ఫూర్తితోనే మేము ప్రతి ప్రయాణికుడిని మా ప్రాధాన్యతగా భావిస్తున్నాం" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో విమాన ప్రయాణం కేవలం ఉన్నత వర్గాలకే పరిమితం కాకుండా, సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి వచ్చిందని మంత్రి వివరించారు. 'ఉడాన్' వంటి పథకాల ద్వారా విమాన ప్రయాణం చౌకగా, సులభంగా మారిందన్నారు. దీనికి ఉదాహరణగా హిండన్ విమానాశ్రయాన్ని ఆయన ప్రస్తావించారు. 2020లో కేవలం ఒకే ఒక్క విమాన సర్వీసు ఉన్న ఇక్కడి నుంచి ఇప్పుడు దేశంలోని 16 నగరాలకు విమానాలు నడుస్తున్నాయని తెలిపారు. 'డిజిటల్ ఇండియా మిషన్'లో భాగంగా అతి త్వరలో దేశంలోని అన్ని విమానాశ్రయాల్లో వైఫై సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన కీలక ప్రకటన చేశారు. ఆత్మనిర్భర్ భారత్ పునాదులపై వికసిత భారత్ నిర్మించడమే లక్ష్యమని, దీనికోసం విమానయాన రంగంలోని భాగస్వాములందరూ స్థానిక ఉత్పత్తులనే ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రధాని మోదీపై షర్మిల తీవ్ర ఆరోపణలు

### బీజేపీకి ఈసీ కీలుబొమ్మ అని షర్మిల మండిపాటు
### దేశవ్యాప్తంగా పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని ఆరోపణ
### నకిలీ లాగిన్లతో ఓట్లు తొలగించడం ఉగ్రవాద చర్యతో సమానమని ఫైర్





అమరావతి: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై, భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. దేశంలో పథకం ప్రకారం ఓట్ల చోరీ జరిగిందని, దీని వెనుక ప్రధాని మోదీ ఉన్నారని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓట్ల తొలగింపు వ్యవహారంపై ఆధారాలతో మాట్లాడుతుంటే, ప్రధాని మోదీ బండారం బయటపడుతోందని గురువారం ఎక్స్ వేదికగా వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల సంఘం, బీజేపీకి కీలుబొమ్మగా మారిందని షర్మిల ఆరోపించారు. లక్షలాది మంది ఓటు హక్కును కాలరాస్తూ, బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. "ప్రధాని మోదీ కోసం అవసరమైన చోట దొంగ ఓట్లు సృష్టించడం, కాంగ్రెస్‌కు అనుకూలమైన చోట ఓట్లు తొలగించడం ద్వారా ఈసీ తన స్వయంప్రతిపత్తిని కోల్పోయింది" అని ఆమె పేర్కొన్నారు. కర్ణాటకలోని అలంద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందనే ఉద్దేశంతోనే, నకిలీ లాగిన్ల ద్వారా సుమారు 6 వేల ఓట్లను తొలగించారని ఆమె ఆరోపించారు. సాఫ్ట్‌వేర్‌ను హైజాక్ చేసి, ఆటోమేటెడ్ ప్రోగ్రామింగ్ ద్వారా ఓట్లను తొలగించడం దేశద్రోహంతో సమానమని షర్మిల అభిప్రాయపడ్డారు. నకిలీ ధృవపత్రాలు, తప్పుడు ఫోన్ నంబర్లతో ఓట్లను అక్రమంగా తొలగించడాన్ని ఉగ్రవాద చర్యగా ఆమె అభివర్ణించారు. రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన విధంగా, తొలగించిన ఓటర్ల పూర్తి వివరాలను, వాటికి ఉపయోగించిన ఫోన్ నంబర్లు, ఓటీపీల సమాచారాన్ని వారం రోజుల్లోగా బహిర్గతం చేయాలని ఆమె ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్న వారికి ఈసీనే స్వయంగా రక్షణ కల్పిస్తున్నట్లు భావించాల్సి ఉంటుందని షర్మిల హెచ్చరించారు.

# 366 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 18: రైతుల పెట్టిన పంటలకు సరిపడా యూరియాను వ్యవసాయ శాఖ రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం బాపట్ల జిల్లా లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె లు మరియు పి ఏ సి ఎస్ కేంద్రాల 18 ద్వారా 259.170 మెట్రిక్ టన్నుల యూరియా ను2075 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా 366 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# లండన్లో జాబ్ వదులుకొని ఐఏఎస్..ఇప్పుడు సీఈవోగా.. సతీమణిపై ఆఫీసర్ ప్రశంసలు..!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐఏఎస్ ధాత్రి రెడ్డి, ఐపీఎస్ కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ ప్రేమ వివాహం చేసుకున్నారు. ధాత్రి రెడ్డి ఏలూరు జిల్లా నుంచి బదిలీపై రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా నియమితులయ్యారు. ఆమె భర్త శివ కిశోర్ ప్రస్తుతం ఏలూరు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఇద్దరూ ఐఐటీ ఖరగ్‌పూర్‌లో చదివారు, సివిల్స్ ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. ఆ జంటలో ఒకరిది ఆంధ్రప్రదేశ్, మరొకరిది తెలంగాణ. ఇద్దరూ ఒకే కాలేజీలో చదివారు, ఆ తర్వాత సివిల్స్ రాశారు.. ఒకరు ఐపీఎస్, మరొకరు ఐఏఎస్ అయ్యారు. ఆ తర్వాత ప్రేమ వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఐపీఎస్ అధికారి, ఓ జిల్లాకు ఎస్పీ.. ఆమె ఐఏఎస్ అధికారిణి జాయింట్ కలెక్టర్ హోదాలో ఉన్నారు. ఇద్దరూ ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో ఉన్నారు.. ఒకే జిల్లాలో పనిచేస్తున్నారు. ఆ ఇద్దరే ఐఏఎస్ ధాత్రి రెడ్డి , ఐపీఎస్ కొమ్మి ప్రతాప్ శివ కిశోర్. అయితే ఐఏఎస్ ధాత్రి రెడ్డిని ఏపీ ప్రభుత్వ ఏలూరు జిల్లా నుంచి బదిలీ చేసింది.. తాజాగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవోగా నియమించారు.ధాత్రి రెడ్డి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా బాధ్యతలు స్వీకార కార్యక్రమానికి భర్త కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ కూడా వెళ్లారు. ఈ సందర్భంగా ధాత్రి రెడ్డి ట్వీట్ చేశారు. 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్), ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ (ఏ పి ఐ ఎస్) సి ఇ ఒగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉంది. వ్యవస్థాపకత ద్వారా అందరినీ కలుపుకొని పోయే ఒక మంచి వాతావరణాన్ని నిర్మిస్తాను. కొత్త ఆలోచనలను ప్రోత్సహిస్తూ, సమాజంపై సానుకూల ప్రభావం చూపేందుకు కృషి చేస్తాను. ఒక మంచి ఎకోసిస్టమ్‌ను నిర్మించాలని ఎదురు చూస్తున్నాను' అన్నారు.ధాత్రి రెడ్డి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సిఇఒగా బాధ్యతలు స్వీకరించడంపై భర్త కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ ట్వీట్ చేశారు. 'డచ్ బ్యాంక్ లండన్‌లో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్‌లో మంచి ఉద్యోగం వదిలి.. ఐఏఎస్ ద్వారా ప్రజలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఏ పిఐఎస్ సిఇఒగా బాధ్యతలు చేపట్టడం చూస్తే.. ఇది రెండు ప్రపంచాల మధ్య వారధిలా ఉంది. ఆవిష్కరణతో ప్రభావం, సంస్థతో భాగస్వామ్యం అనే నినాదంతో మీరు ముందుకు సాగుతున్నారు. ఇది చాలా గర్వంగా ఉంది' అంటూ ఎమోషనల్ ట్వీట్ చేశారు శివ కిశోర్.ధాత్రి రెడ్డి, కిశోర్ ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఇంజినీరింగ్ చదివారు.. ఇష్టపడి ప్రేమ వివాహం చేసుకున్నారు. కొమ్మి ప్రతాప్ శివ కిశోర్‌ది నెల్లూరు జిల్లా వరిపాడు మండలం చుంచులూరు.. తండ్రి కొమ్మి నారాయణ ఉపాధ్యాయుడిగా పని చేశారు.. తల్లి నిర్మల గృహిణి. కిశోర్ స్కూల్, ఇంటర్ విద్యాభ్యాసం నెల్లూరు జిల్లాలోనే కొనసాగింది. ఆ తర్వాత ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు వచ్చింది.. అక్కడ బయో టెక్నాలజీ, బయో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా.. ఆ వెంటనే బెంగళూరులో సీనియర్ సైంటిస్ట్‌గా 4 ఏళ్లు ఉద్యోగం చేశారు. ఓ వైపు ఉద్యోగం చేస్తూనే సివిల్స్ కోసం చదివారు.. తొలి రెండు ప్రయత్నాల్లో సక్సెస్ దక్కలేదే. మూడో ప్రయత్నంలో 153వ ర్యాంకు సాధించి ఐపీఎస్‌కు ఎంపికయ్యారు.. 2018లో హైదరాబాద్ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన తొలి పోస్టింగ్ కర్నూలు జిల్లాలో ట్రైనీ ఐపీఎస్‌గా దక్కింది. కిశోర్ 2019 బ్యాచ్ ఐపీఎస్ అధికారి.పెద్దిటి ధాత్రిరెడ్డి సొంత ఊరు తెలంగాణలోని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్లబావి. తండ్రి కృష్ణారెడ్డి, తల్లి సుశీల.. ఆమె చదువు హైదరాబాద్‌లో కొనసాగింది.. ఆ తర్వాత ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ధాత్రిరెడ్డికి లండన్‌లో డచ్ బ్యాంకులో పనిచేసే అవకాశం కూడా వచ్చింది. కానీ ఆమె మాత్రం సివిల్స్‌వైపు మొగ్గు చూపారు.. ముందు ఐపీఎస్‌కు ఎంపికకాగా.. 2019లో ఖమ్మం జిల్లాలో పనిచేశారు. ఆమె ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో మళ్లీ సివిల్స్ రాసి ఐఏఎస్ అయ్యారు.. 2020 అక్టోబరులో ఒడిశా కేడర్‌లో సబ్ కలెక్టర్‌గా విధుల్లో చేరారు. ధాత్రి రెడ్డి తల్లి క్యాన్సర్‌తో పోరాడి కోలుకున్నారు.. కానీ 2021 కరోనా బారినపడి ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత పరిణామాలతో ధాత్రి రెడ్డి 2023లో ఏపీ కేడర్‌కు బదిలీ అయ్యారు. ఆ తర్వాత వీరిద్దరు ఒకే జిల్లాలో పనిచేశారు.. తాజాగా బదిలీపై ధాత్రి రెడ్డి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవోగా అమరావతికి వచ్చేశారు.. కిశోర్ మాత్రం ఏలూరు జిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు.

# అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తాం... జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 18: మార్టూరులో డీఎస్సీ–2025 ఎంపికైన అభ్యర్థుల బస ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిత్తూరు నుండి వచ్చే సుమారు 500 మంది డీఎస్సీ అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యుల కోసం మార్టూరు మండలంలో అర్చిని డిగ్రీ కళాశాల, రాయల్ పైనేరు హై స్కూల్, వివేకానంద బాలుర పాఠశాలలను బస కేంద్రాలుగా ఎంపిక చేశామని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. గురువారం రాత్రి నుంచి అభ్యర్థులు ఈ కేంద్రాలలో ఉండేలా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయనున్నామని, ఈ నెల 19న అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు డీఎస్సీ–2025 ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్స్ అందజేయనున్నారు. ఈ సందర్భంగా అమరావతికి బయలుదేరే అభ్యర్థుల కోసం ఈ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఏర్పాట్ల పర్యవేక్షణ బాధ్యతలను కలెక్టర్ స్వయంగా చూసి, ఆర్డీఓ గ్లోరియాతో కలసి పరిశీలించారు. ముగ్గురు ఎంఈఓలను ఇన్‌చార్జీలుగా నియమించి, ఓవరాల్ ఇన్‌చార్జ్‌గా డీఈఓ పురుషోత్తం, పర్యవేక్షణ అధికారిగా ఆర్డీఓ గ్లోరియాకు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# బాపట్ల పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్

- మహిళలు, చిన్నారుల పై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం
- గంజాయి ఇతర మత్తుపదార్థాల కట్టడి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం
- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోము
- సముద్రతీరంలో యాత్రికుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నాము



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 18: మహిళలు, చిన్నారుల పై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బాపట్ల పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్ లను, బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసినారు. స్టేషన్/ కార్యాలయాల పరిసరాలను పరిశీలించి, నిర్వహించు క్రైమ్ రికార్డ్ లను పరిశీలించారు. స్టేషన్ ల పరిధిలలో ఎక్కువగా జరిగిన నేరాల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలోని నేర సమాచారాన్ని, కేసులలో పురోగతి, ఛార్జ్ షీట్ దాఖలు తదితర వివరాలను సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ వేగవంతంగా నేరాలను ఛేదించాలన్నారు. నేరాలను కట్టడి చెయ్యడం పై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుండి విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై , మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించరాదని తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల ఎవరైనా అమర్యాదగా వ్యవహరించిన, కించపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సంబంధిత కేసుల దర్యాప్తును వేగవంతంగా నిర్వహించాలని సూచించారు. మహిళా సంబంధిత ఫిర్యాదులు స్వీకరించడానికి ఏర్పాటు చేసిన మహిళా సహాయ కేంద్రంలో తప్పని సరిగా మహిళా పోలీస్ అధికారి విధులు నిర్వహించాలన్నారు. స్టేషన్ ల పరిధిలలో ఎక్కువగా నేరాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి ఆప్రాంతాల పై నిఘా ఉంచాలన్నారు. సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ఉండాలన్నారు. నేరాల కట్టడిలో సిసి కెమెరాల పాత్ర కిలమని తెలిపారు. పోలీస్ స్టేషన్,



కార్యాలయాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం బాపట్ల పట్టణంలో పర్యటించి ట్రాఫిక్ సమస్యల గురించి తెలుసుకొని అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా బాపట్ల టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు స్టేషన్ల పరిధిలో ఎక్కువగా జరిగిన నేరాల గురించి తెలుసుకొని వాటిని కట్టడి చేసేందుకు పోలీస్ అధికారులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. సమాజంలో యువత భవిష్యత్తు పై తీవ్ర ప్రభావం



చూపుతున్న గంజాయి ఇతర మత్తు పదార్థాలను కట్టడి చేసేందుకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు దిశా నిర్దేశం చెయ్యడం జరిగిందన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల ఎవరైనా అమర్యాదగా వ్యవహరించిన, కించపరిచే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందు తీసుకోవలసిన చర్యల గురించి వివరించడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలైన సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లకు అధిక సంఖ్యలో యాత్రికులు వస్తుంటారన్నారు. అదే వారాంతాలు, సెలవు దినాలలో వారి సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. దాని దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంతాలలో యాత్రికులకు కల్పించవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, బాపట్ల ఎస్.బి సిఐ జి.నారాయణ, బాపట్ల పట్టణ, రూరల్, బాపట్ల రూరల్ సర్కిల్ సిఐ లు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీచ్ ఫెస్టివల్ వేడుకలకు సూర్యలంక సముద్రతీరంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం

## జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 18: ఈ నెల 26, 27, 28 తేదీలలో సూర్యలంక సముద్రతీరంలో జరగనున్న బీచ్ ఫెస్టివల్ వేడుకలలో పాల్గొనేందుకు సెప్టెంబర్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు బాపట్ల జిల్లా సూర్యలంకకు విచ్చేయచున్న నేపద్యంలో యాత్రికుల వాహనాల పార్కింగ్, వీఐపీ వాహనాల పార్కింగ్, కాన్వాయ్ ప్రయాణించే మార్గం, సభా వేదిక, స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని, హెలిపాడ్, సూర్యలంక మెరైన్ పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ గురువారం పరిశీలించారు. బీచ్ ఫెస్టివల్ వేడుకలను చూసేందుకు విచ్చేసే యాత్రికుల వాహనాల పార్కింగ్ ప్రదేశాన్ని మరింతగా విస్తరించవలసిన అవసరం ఉందని అధికారులకు జిల్లా ఎస్పీ తెలిపారు. వాహనాల పార్కింగ్ ప్రాంతాన్ని సెక్టార్లుగా విభజించుకుని ఆ సెక్టార్ లోకి వెళ్లే వాహనం వచ్చే వాహనాలకు అంతరాయం కలగకుండా తగిన విధంగా మార్గాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విఐపి కాన్వాయి ప్రయాణించే మార్గం, సభా వేదికను పరిశీలించారు. ఆ ప్రదేశాలలో తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యల గురించి అధికారులకు వివరించారు. సూర్యలంక సముద్ర తీరాన్ని పరిశీలించి బీచ్ ఫెస్టివల్ కు యాత్రికులు అత్యధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా పటిష్టమైన భద్రతా చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న 15 మంది గజ ఈతగాళ్లతో పాటు మరి కొంతమందిని నియమించుకోవాలన్నారు. నిర్దిష్ట లోతులలో జెండాలు



ఏర్పాటు చేసి అక్కడ పడవలలో పోలీసులు గజఈతగాళ్లతో గస్తీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ పెట్రోలింగ్ నిరంతరం జరిగే విధంగా చూసుకోవాలన్నారు. పర్యాటక, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయంగా వ్యవహరిస్తూ బీచ్ ఫెస్టివల్ వేడుకలు చూసేందుకు వచ్చే యాత్రికలకు ఏటువంటి అసౌకర్యం తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి గారి పర్యటన జరిగే సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి జి రామాంజనేయులు, ఎస్బి ఇన్స్పెక్టర్ జి నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై డి.యన్.ఆర్ కాలేజిలో సదస్సు



భీమవరం సెప్టెంబర్ 18 :ప్రపంచ వ్యాప్తంగా సమాచార సాంకేతిక రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని వాటిపై విద్యార్థులకు తగిన అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో డి.యన్.ఆర్ కళాశాలలో రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఒక సదస్సును ఏర్పాటు చేయటమై నదని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి.మోజెస్ తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో టెక్ మహేంద్ర కంపెనీ కి చెందిన సీనియర్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీ బి. సతీష్ మరియు రీకండైన్ట్ టెక్ సొల్యూషన్స్ అనే అంకుర కంపెనీ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల సాఫ్ట్ వేర్ కంపెనీలలో పనిచేసే వారిలో కొంతమంది నిరుద్యోగులు అయ్యే అవకాశాలు ఉన్నాయని అనడంలో ఎలాంటి సంశయం లేదు. కానీ రాబోయే రోజులలో రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లకు అత్యధిక ప్రాముఖ్యత ఉంటుందని రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లు లేని సమాజాన్ని ఊహించలేమని అన్నారు. విద్య, వైద్య, శాస్త్ర, సాంకేతిక, ఉత్పాదక, సేవా మొదలగు అనేక రంగాలలో ఇవి ప్రముఖ పాత్ర వహిస్తాయని తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా వాటిపై తగిన తర్ఫీదును పొంది సుశిక్షితులు అవ్వ వలసిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల పాలక వర్గ అధ్యక్షులు శ్రీ గోకరాజు వెంకట నరసింహ రాజు, కార్యదర్శి మరియు కరస్పాండెంట్ శ్రీ గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), ఉపాధ్యక్షులు శ్రీ గోకరాజు పాండురంగ రాజు, పాలకవర్గ సభ్యులు శ్రీ పి.రామకృష్ణంరాజు సదస్సులో పాల్గొన్న అధ్యాపకులను విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

# జిల్లాలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన తగిన చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





భీమవరం )సెప్టెంబర్ 18 : గురువారం భీమవరం కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి సంస్థ, పర్యాటకం, ఎంప్లాయిమెంట్, కెవిఐబి అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు వివిధ వర్గాలను సమాయాప్తపరచడంతో పాటు ప్రోత్సాహక దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు సన్నాహక చర్యలు చేపట్టాలన్నారు. గతంలో పరిశ్రమల ఏర్పాటుకు మంజూరు చేసిన పరిశ్రమలను స్థాపించారా, ఉత్పత్తి కొనసాగుతోందా, మార్కెటింగ్ ఎలా చేస్తున్నారు తదిత వివరాలను అంద జేయా లన్నారు. జిల్లా అన్ని రంగాల లో అభివృద్ధి చెంది నప్పుడే స్థిరమైన వృద్ధిరేటు సాధించగల మన్నారు. దీనినిలో భాగంగా పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయా లన్నారు. పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తే ఏ విధమైన ప్రోత్సాహకాలను పొందగలరో రాయితీపై భూమి, స్టాంప్ డ్యూటీ రాయితీ, లీజు పద్ధతి, ఎస్సీ, ఎస్టీ క్యాటగిరిలకు ప్రత్యేక రాయితీలు, తదితర వివరాలపై విస్తృత సమాచారాన్ని అందించాలన్నారు. ఖాదీ విలేజ్ ఇండస్ట్రియల్ బోర్డ్ ఉండే ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను పరిశీలించాలన్నారు. కె వి ఐ బి ద్వారా పీఎంఈజీపి కింద సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ రుణాలను మంజూరు చేయాలని సూచించారు.జిల్లాలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు విస్తృత చర్యలు చేపట్టాలని జిల్లా పర్యాటకశాఖ అధికారిని ఆదేశించారు. సామాజిక మౌలిక వసతులు పెంపొందించే దిశగా జిల్లాలో కొత్త హోటల్స్ ఏర్పాటుకు ఉన్న అంశాలను పరిశీలించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక కొత్త హోటల్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో తరచూ ప్లేస్మెంట్ డ్రైవ్ లను ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. 2024 నుండి నేటి వరకు ఎన్ని ప్లేస్మెంట్ డ్రైవ్ లను ఏర్పాటు చేశారు, ఎంతమంది ఎంపిక అయ్యారు, ఎంతమంది ఉద్యోగాలలో పనిచేస్తున్నారు తదితర వివరాలను అందజేయాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారిని ఆదేశించారు. చదువుకున్న ఏ ఒక్కరు నిరుద్యోగులుగా ఉండకూ డదనే లక్ష్యంతో పనిచేయాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. ఐటిఐలో అప్ గ్రేడేషన్ స్కీం స్కిల్ హబ్ అండ్ స్పోక్ మోడల్ ను అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు. మంగపతి రావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకమాన్, జిల్లా పర్యటక శాఖ అధికారి ఏ.వి. అప్పారావు, ఉండి ఐటిఐ ప్రిన్సిపాల్ ఆనంద్ వేణు గోపాల్, కె.వి.ఐ.బి అధికారి ఆనంద్, ఎంప్లాయిమెంట్ యంగ్ ప్రొఫెషనల్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ పీ.వీ సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్



ఏలూరు :. 18 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్న ఏలూరు వన్ టౌన్ నిడమర్రు సర్కిల్ మరియు కైకలూరు సర్కిల్ పోలీస్ అధికారులు సదరు మోటార్ సైకిల్ విలువ 13 లక్షల 55 వేల రూపాయలు.ఏలూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముద్దాయి మందపాటి జీవన్ తండ్రి లేట్ శ్రీను, 20 సం.లు యాదవ భీమడోలు బీసీ కాలనీ అను అతన్ని అదుపులోని తీసుకొని అతని వద్ద నుండి ఏడు మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. వాటి ఈ విలువ 4,55,000.నిడమర్రు సర్కిల్ పరిధిలో ముద్దాయి ఇద్దరు ముద్దాయి లు జక్కుల ప్రభు కుమార్ తండ్రి ఏసు 26 సంవత్సరములు మాల పాలమూరు గ్రామము ఉండి మండలం మరియు చట్టంతో విభేదించిన బాలుడు లను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 05 మోటర్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నారు వాటి యొక్క విలువ 3,55,000. రూపాయలు కైకలూరు రూరల్ సర్కిల్ పరిధిలో ఒక ముద్దాయి షేక్ ఇమ్రాన్ తండ్రి గౌస్ బాష వయసు 25 సంవత్సరములు ముస్లిం కృష్ణానగర్ తాడేపల్లి గుంటూరు జిల్లా అదుపులోని 06 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నారు వాటి యొక్క విలువ 5,40,000 రూపాయలు పై ముగ్గురు నేరస్తులు కూడా ఏలూరు జిల్లా కృష్ణాజిల్లా ప్రకాశం జిల్లా లలో మోటార్ సైకిల్ నేరాలకు పాల్పడినారు.స్వాధీనం చేసుకున్నటువంటి మోటార్ సైకిళ్లు ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 02,దెందులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి,తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి,భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి,ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి,గన్నవరం పోలీస్ స్టేషన్ కృష్ణా జిల్లా పరిధిలో ఒక్కటి,గణపవరం పోలీస్ స్టేషన్ పరిధిలో 03,నిడమర్రు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి,చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్,కలిదిండి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్,ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్,పెదపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్,ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్, ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు మొత్తం 18 మోటార్ సైకిళ్ళు వాటి యొక్క విలువ 13,55,000.రూపాయలు ఉంటుందని తెలిపారు.

# వినియోగదారులు సహకరించాలి

భీమవరంసెప్టెంబర్ 18 : 33/11 కెవి ఇండోర్ సబ్-స్టేషన్ ఎంఆర్ఓ-ఆఫీస్ లోని 33/11కె వి ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రము పరిధిలో సబ్ స్టేషన్ మైంటెనెన్స్ నిమిత్తం మరియు కేబుల్ కిట్స్ మార్పు కొరకు 19-09-2025లిశుక్రవారం ఉదయం 08-00గంటలనుండి మధ్యాహ్నం 02-00 వరకు లి చిన మసీద్, మావులమ్మ గుడి వీధి, సర్రాజు వారి స్ట్రీట్, తట వర్తి వారి స్ట్రీట్, రెస్ట్ హౌస్ రోడ్, వెంకయ్య నాయుడు వారి వీధి, గంగానమ్మ గుడి ఏరియా యానామధుర్రు కాలువ గట్టు, సండే మార్కెట్, భీమేశ్వర స్వామి రోడ్, బ్యాంక్ కాలనీ ఏరియా, టౌన్ హాల్ రోడ్డు, కురిసేటి వారి వీధి, గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డు, తాలూకా ఆఫీస్ రోడ్డు,సుంకరపద్దయ్య వీధి, శంకర్ మఠం ఏరియాకు తరుచు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ.ఈ)ఎన్. వెంకటేశ్వర రావు తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు

# ఖరీఫ్ లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

**రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలి: రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ జరగాలి**


**ఈ-పంట, ఈ-కెవైసి నమోదు నూరుశాతం పూర్తి చేయాలి**

**ఖరీఫ్ ధాన్యం సేకరణపై ముందస్తు ప్రణాళికపై అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దిశా నిర్దేశం**



ఏలూరు :.రానున్న ఖరీఫ్ లో ఏలూరు జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పటిష్టమైన ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం రానున్న ఖరీఫ్ లో ధాన్యం సేకరణపై ముందస్తు ప్రణాళికపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతులు ఎదుర్కోబోయే సమస్యలను అధికారులు ముందుగానే గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ లో లక్షా 91 వేల 534 ఎకరాలలో ఖరీఫ్ సాగవుతుండగా, 5 లక్షల 74 వేల 552 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, దానిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను రైతుల నుండి మద్దత్తు ధరకు సేకరించేలా అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఖరీఫ్ లో ధాన్యంను తేమ శాతం ను అనుసరించి క్వింటాలుకు కామన్ రకమును రూ 2369 మరియు గ్రేడ్ ఏ రకమును రూ. 2389 ల చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత సంవత్సరం 3. 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించామని, ప్రస్తుత ఖరీఫ్ లో గత లక్ష్యానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నులతో మొత్తం 4 లక్షల మెట్రిక్ ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ముందే గ్రామ స్థాయిలో ఈ-పంట, ఈ-కెవైసి నమోదు నూరుశాతం పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బంది లేకుండా కస్టోడియన్ అధికారులను నియమించాలని, మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీ ఏర్పాటుచేసి నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఏ ప్రాంతం నుండి ఎంతమేర ధాన్యం వస్తుంది అంచనా వేసి అందుకు అనుగుణంగా ధాన్యం సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 265 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ధాన్యం నాణ్యత, పరిమాణం, తేమశాతంలో ఎలాంటి తేడా లేకుండా సజావుగు ఉండాలాగా పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నారు. రైతులకు అనువైన విధంగా ధాన్యం సేకేరణ కేంద్రాలను రైస్ మిల్లులకు సమన్వయం చేయాలన్నారు. కంప్యూటర్లు గోనెసంచులు, వేయింగ్ మిషన్లు, తేమశాతం కొలిచే పరికరాలు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లను తహసీల్దార్ తనిఖీ చేయాలన్నారు. రైస్ మిల్లుల్లో యంత్రాలు కెపాసిటీ, పనితీరు, గోడౌన్ల నిల్వ, అగ్నిమాపక నియంత్రణ చర్యలు, సంబంధిత అంశాలను సంబంధిత అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం సేకరణలో రైతులు, మిల్లర్లు, రవాణా పరమైన ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గోనెసంచుల సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన గోనెసంచుల రైతులకు అందించాలన్నారు.సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్స్ అసోషియేషన్ సభ్యులు, ట్రాన్స్ పోర్టర్లు, తదితరులు ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కు చెప్పారు.సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, డిఎస్ఓ అబ్రహం, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు శివరామమూర్తి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ కె. హబీబ్ బాషా, ఉప రవాణా కమీషనరు షేక్ కరీం , డిసిఓ శ్రీనివాస్, డిసిఎంఎస్ బిఎం కృష్ణ మోహన్, ఎఫ్ సి ఐ డిఎం కె. పి . రెడ్డి, రైస్ మిల్లర్ల అసోషియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్ పోర్ట్ అసోషియేషన్ ప్రతినిధులుపాల్గొన్నారు.

# జిల్లాలో హోమ్ కంపోస్ట్ తయారీ, మిద్దె తోటల పెంపకానికి ప్రోత్సహించాలి: కలెక్టర్





భీమవరం సెప్టెంబర్ 18 : జిల్లాలో హోమ్ కంపోస్ట్ తయారీ, మిద్దె తోటల పెంపకానికి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.గురువారం భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ, మిద్దె తోటల పెంపకం, ఎస్ టి పి ల ఏర్పాటుకు చర్యలు, శానిటేషన్ డ్రైవ్ తదితర అంశాలపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో వర్మీ కంపోస్ట్ తయారు చేసుకోవడం, మిద్దె తోటలు పెంపకానికి ప్రోత్సాహం అందించాలన్నారు. ఇప్పటికే వివిధ గృహాలలో ఏర్పాటు చేసుకున్న మిద్దె తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పత్రికలకు కూడా సమాచారం అందించడం ద్వారా వారిని ప్రోత్సహించాలన్నారు. జిల్లాకు మంజూరైన మూడు ఎస్టీపీల ఏర్పాటుకు వెంటనే చర్యలు ప్రారంభించాలన్నారు. శానిటేషన్ డ్రైవ్ పెట్టి స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వామ్యులను చేయాలని సూచించారు. పెద్దపెద్ద హోటల్స్, షాపింగ్ మాల్స్, కళ్యాణ మండపాలు వద్ద వారి చెత్తను వారి ప్రదేశంలోనే డీకంపోస్ట్ చేసే విధానానికి ప్రోత్సహి ంచాలన్నారు. ప్రధానంగా పొడి చెత్త, తడి చెత్త వేరు చేసి చెత్త సేకరణ కు అప్పచెపితేనే టన్నుల్లోకొద్ది వచ్చే చెత్త నిర్వహణకు సాధ్యమ వుతుందని దీనిని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. లెగసీ వేస్ట్ క్లియరెన్స్ను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. ప్రయోగాత్మకంగా తడి చెత్తను గుంట తవ్వి దానిలో వేయడం ద్వారా డికంపోస్ట్ చేయడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. పట్టణ ప్రాంతాలలో పరిశుభ్రత కొంత మెరుగ్గా ఉన్న, గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రతను మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మున్సిపల్ పరిధిలో ఆక్రమణలను, బిల్డింగ్ ప్లాన్స్ లో వ్యత్యాసాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో విషాదం: జ్యూస్ తాగుతూ గుండెపోటుతో యువకుడు మృతి

హైదరాబాద్: హైదరాబాద్ నగర శివారు ఇబ్రహీంపట్నంలో విషాదకర సంఘటన జరిగింది. ఖమ్మం జిల్లాకు చెందిన 30 ఏళ్ల ఏకలవ్య అనే యువకుడు జ్యూస్ తాగుతుండగా గుండెపోటుతో కుప్పకూలి అక్కడికక్కడే మరణించాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కాగా, యువత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, జీవనశైలి మార్పులు చేసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.మనిషి జీవితం నీటి బుడగలాంటింది. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. అంతా బాగుందనుకునేలోపే తలకిందులైపోతుంది. అప్పటి వరకు సరదాగా ఉన్నవారు కూడా ఆకస్మాత్తుగా వచ్చే ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతుంటారు. తాజాగా.. హైదరాబాద్ శివారు ఇబ్రహీంపట్నంలోనూ విషాదకర ఘటన చోటు చేసుకుంది. జ్యూస్ తాగడానికి వచ్చిన యువకుడు గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. చూస్తుండగానే క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోయాడు. యువకుడి అకాల మరణం స్థానికులను, అతని కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లాలోని పల్లిపాడుకు చెందిన ఏకలవ్య అనే యువకుడు ఇబ్రహీంపట్నం కేంద్రంలోని ఓ జ్యూస్ షాప్ వద్ద జ్యూస్ తాగేందుకు వెళ్లాడు. ఆర్డర్ ఇచ్చిన జ్యూస్ తాగుతుండగా.. అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. దాంతో అతను అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. యువకుడి పరిస్థితి గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. సీపీఆర్ చేసి అతడి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో పోలీసులకు సమాచారం అందించారు.అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో.. పోలీసులు హుటాహుటిన తమ వాహనంలోనే ఏకలవ్యను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. కానీ దురదృష్టవశాత్తు, అప్పటికే అతను ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధారించారు. 30 ఏళ్ల యువకుడు గుండెపోటుతో మరణించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పోలీసులు ఏకలవ్య మృతి విషయాన్ని అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ మధ్య కాలంలో యువతలో గుండెపోటు మరణాలు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. జీవనశైలిలో మార్పులు, తగిన శారీరక శ్రమ లేకపోవటం, అధిక ఒత్తిడి, చెడు ఆహారపు అలవాట్లు వంటివి ఆకస్మిక గుండెపోట్లకు కారణాలుగా వైద్య నిపుణులు చెబుతున్నారు. యువత తమ ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. రోజులో కనీసం అర గంటైనా వ్యాయామానికి కేటాయించాలని చెబుతున్నారు. జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండటంతో పాటు పోషక విలువలు ఉన్న ఇంటి భోజనానికే ప్రాధాన్యత ఇవ్వాలని యువతకు వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# మహిళలకు బతుకమ్మ కానుక..

## రెండు చొప్పున చీరలు పంపిణీ, ఒక్కో చీర ఖరీదు ఎంతంటే..?



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు 'రేవంతన్న కానుక' పేరుతో చేనేత చీరలను పంపిణీ చేయడానికి సిద్ధమైంది. గతంలో చీరల నాణ్యతపై విమర్శలు రావడంతో ఈసారి నాణ్యమైన చీరలను అందిస్తున్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు చీరలు ఇవ్వడంతో పాటు.. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది.తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా స్వయం సహాయక సంఘాల (%వాఎ+%) సభ్యులకు ప్రత్యేక బహుమతి అందించనుంది. ' రేవంతన్న కానుక ' పేరిట, ఇందిరా మహిళా శక్తి పథకం కింద ప్రతి సభ్యురాలికి రెండు చొప్పున చేనేత చీరలు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకూ బతుకమ్మ చీరలు ఇచ్చింది. కానీ వాటి నాణ్యతపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ పరిస్థితిని గమనించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది చీరల పంపిణీని నిలిపివేసింది. అయితే ఆ నిర్ణయంపై వ్యతిరేకత రావడంతో ఈసారి నాణ్యమైన చీరలను అందించాలని డిసైడ్ అయింది.ఈ పథకం ప్రధాన ఉద్దేశం కేవలం మహిళలకు చీరలు ఇవ్వడమే కాదు, చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కూడా. ఈ చీరలను వరంగల్, కరీంనగర్, సిరిసిల్ల వంటి జిల్లాల్లోని చేనేత కేంద్రాల్లో తయారు చేయించారు. దీని ద్వారా చేనేత కార్మికుల జీవితాలు మెరుగుపడతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపిక చేసిన ప్రత్యేక డిజైన్‌లలో ఈ చీరలు తయారయ్యాయి. ఒక్కో చీర సుమారు రూ.800 విలువ ఉంటుందని అంచనా.గతంలో రేషన్ కార్డుల ఆధారంగా చీరలు పంపిణీ చేయగా.. ఈసారి కేవలం స్వయం సహాయక సంఘాల సభ్యులకు మాత్రమే ఈ చీరలను అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మహిళా సంఘాల సభ్యుల సంఖ్యను లెక్కించారు. వీరందరికీ చీరలు పంపిణీ చేయనున్నారు. చీరల పంపిణీ బాధ్యతలను మెప్మా సిబ్బందికి అప్పగించారు. జిల్లా, మండల స్థాయిల్లో నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేసి, అక్కడ నుంచి గ్రామాలకు తరలించి సభ్యులకు అందజేస్తారు. రెండు రకాల సైజుల్లో 6.5 మీటర్లు, 9 మీటర్ల చీరలు అందుబాటులో ఉంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా సంఘాలకు చీరలు ఇవ్వడం ఇదే మొదటిసారి. చీరల పంపిణీతో మహిళల గౌరవాన్ని పెంచడంతో పాటు, చేనేత రంగానికి చేయూతనిస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది.

# అత్త శ్రద్ధాంజలి ఫ్లెక్సీ తీసుకెళ్తూ యాక్సిడెంట్‌లో అల్లుడు మృతి..




హైదరాబాద్: వికారాబాద్ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. అత్త మరణంతో శోకసంద్రంలో మునిగిన అల్లుడు శ్రీనివాస్.. ఆమెకు శ్రద్ధాంజలి ఫ్లెక్సీ చేయించి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఒకే రోజు అత్త, అల్లుడు మరణించడంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.విధి ఆడే వింత నాటకం ఎలా ఉంటుందో మరోసారి నిరూపితమైంది. అత్త మరణంతో విషాదంలో ఉన్న అల్లుడు.. ఆమెకు శ్రద్ధాంజలి ఫ్లెక్సీ చేయించి తిరిగి వెళ్తుండగా.. ఘోర రోడ్డు ప్రమాదంలో అతడూ ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయవిదారక ఘటన వికారాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. ఒకే రోజు అత్త, అల్లుడి మరణాలతో వారి ఇంట్లో తీవ్ర విషాదం అలుముకుంది.వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా పుల్మద్ది గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ (35) హైదరాబాదులో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ లో హోంగార్డుగా పనిచేస్తున్నాడు. శ్రీనివాస్ అదే గ్రామానికి చెందిన జోగు లక్ష్మమ్మ కుమార్తె మాధవిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. శ్రీనివాస్ అత్త లక్ష్మమ్మ అనారోగ్యంతో బుధవారం ఉదయం మరణించారు. ఆమె అంత్యక్రియల కోసం శ్రద్ధాంజలి ఫ్లెక్సీని తయారు చేయించడానికి శ్రీనివాస్ వికారాబాద్ పట్టణానికి వెళ్లాడు.ఫ్లెక్సీని తయారు చేయించుకొని తిరిగి తన స్వగ్రామమైన పుల్మద్దికి బైక్‌పై బయలుదేరాడు. కానీ విధి అతని పాలిట మృత్యువు రూపంలో కాచుకుని ఉంది. కొత్తగడి ప్రాంతంలోని రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించబోయి అతని బైక్ అదుపు తప్పింది. సరిగ్గా అదే సమయంలో వేగంగా వచ్చిన ఒక డీసీఎం వాహనం అతడి తల మీదుగా వెళ్లింది. ఈ భయంకరమైన ప్రమాదంలో శ్రీనివాస్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ప్రమాద స్థలంలో కనిపించిన దృశ్యం అందరినీ కంటతడి పెట్టించింది. అత్తకు శ్రద్ధాంజలి సమర్పించడానికి తీసుకెళ్తున్న ఫ్లెక్సీ, అల్లుడి రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహంపై కప్పారు. ఈ దృశ్యం చూసిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒకే రోజు అత్త, అల్లుడు ఇద్దరూ మరణించడంతో పుల్మద్ది గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది. శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి.. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అత్త మరణం, అల్లుడి అకాల మృతితో తీవ్ర విషాదంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరి తరమూ కాలేదు. నిజంగా ఇంతకన్నా ఘోరం ఉండదంటూ స్థానికులు కంటతడి పెట్టుకున్నారు.

# 'అనాథనైన నన్ను దేవుడు మళ్లీ అనాథను చేశాడు..'

## నాలాలో గల్లంతైన దినేష్ భార్య కన్నీటి వేదన



హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అఫ్జల్ సాగర్, వినోబా నగర్ నాలాల్లో వరద ప్రవాహానికి ముగ్గురు కొట్టుకుపోయారు, వారిలో దినేష్ అనే వ్యక్తి ఆచూకీ కోసం అతని భార్య రాజశ్రీ కన్నీటితో ఎదురుచూస్తోంది. అనాథ అయిన రాజశ్రీ.. భర్త దూరమవడంతో మళ్లీ ఒంటరినయ్యానని రోధిస్తోంది.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాద్ నగరం అతలాకుతలమవుతోంది. ఆదివారం సాయంత్రం అయితే వర్షం బీభత్సం సృష్టించింది. వరద ప్రవాహానికి అఫ్జల్ సాగర్, వినోబా నగర్ నాలాల్లో పడి ముగ్గురు వ్యక్తులు కొట్టుకుపోయారు. వారి ఆచూకీ ఇంకా లభించలేదు. ప్రత్యేక బృందాల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటన జరిగి 4 రోజులు గడిచిపోయినా వారి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆశలు సన్నగిల్లిపోతున్నాయి. ఆసిఫ్నగర్ మంగారిబస్తీలోని అఫ్జల్ సాగర్ నాలాలో అర్జున్, అతని అల్లుడు రాము వరద ప్రవాహానికి కొట్టుకుపోగా.. ముషీరాబాద్లోని వినోబా నగర్ నాలాలో దినేష్ (సన్నీ) గల్లంతయ్యాడు.దినేష్ గల్లంతైన చోటే అతని భార్య రాజశ్రీ, మూడేళ్ల కొడుకు కార్తీక్ బిక్కుబిక్కుమంటూ ఎదురుచూస్తున్నారు. దినేష్ పేస్ట్ కంట్రోలర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం రాత్రి భారీ వర్షంలో ద్విచక్రవాహనంపై నాలా పక్కన వెళ్తుండగా వరద ప్రవాహానికి కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. దినేష్ గల్లంతైనప్పటి నుంచి సుమారు 30 మంది బృందం నాలా వెంట గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం కనిపించలేదు. అయితే దినేష్ భార్య రాజశ్రీ కథ వింటే కన్నీళ్లు ఆగవు. ఆమె ఒక అనాథ. తల్లిదండ్రులు లేకపోవటంతో అనాథాశ్రమంలోనే పెరిగింది.ఈ క్రమంలో దినేష్ ఆమెను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. దీంతో రాజశ్రీ మురిసిపోయింది. తనకంటూ ఓ తోడు దొరికిందని.. తాను ఇప్పుడు అనాథను కాదని సంబరపడింది. కానీ విధికి కన్నుకుట్టిందో ఏమో.. నాలా దినేష్‌ను మింగేయటంతో ఆమె మళ్లీ అనాథ అయ్యింది. తనకు దేవుడు అన్యాయం చేసి మళ్లీ అనాథను చేశాడని బోరున విలపిస్తోంది. ఆదివారం రాత్రి మా ఆయన నాలాలో కొట్టుకుపోయాడు. ఈరోజుకు నాలుగు రోజులు అవుతుంది. ఇప్పటికీ మా ఆయన ఆచూకీ దొరకలేదు. ఎవరూ పట్టించుకోవట్లేదు. చివరి చూపు చూద్దామంటే కనీసం శవం కూడా దొరకట్లేదు. నేనో అనాథను.. మా ఆయన ఉన్నాడనే ధైర్యంతో బతుకుతున్నా. ఇప్పుడు మా ఆయన కూడా నాకు దూరమై మళ్లీ అనాథనయ్యా. ఇప్పుడు నాకు ఎవరూ లేరు.' అంటూ రాజశ్రీ ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఆమె మాటలు విన్న స్థానికుల కంటతడి పెట్టుకున్నారు.

# దుబాయ్‌లో ఆవు పేడకు గిరాకీ.. చంద్రబాబు చెప్పింది నిజమే.. ఎందుకు వాడుతున్నారంటే?



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల పంచాయతీరాజ్, పురపాలక శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దుబాయ్‌లో ఆవు పేడకు గిరాకీ పెరుగుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఈ విషయాన్ని పరిశీలించాలని.. స్వయం సహాయక సంఘాలతోనూ చర్చించాలని స్వచ్ఛాంధ్ర అధికారులకు సూచించారు. అయితే దుబాయిలో ఆవుపేడకు గిరాకీ పెరగడానికి కారణాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.కుక్క పిల్ల, అగ్గి పుల్ల, సబ్బు బిళ్ల కాదేదీ కవితకు అనర్హం.. అని అప్పట్లో శ్రీశ్రీ అన్నారు. ఆయన కవితలు, రచయితల కోణంలో ఆ మాట అన్నప్పటికీ.. ఆ మాటను ఇప్పుడు మరో రకంగా అన్వయించుకోవచ్చు. ఈ వేస్ట్, ఆ వేస్ట్.. ఎలక్ట్రానిక్ వేస్ట్.. ఇప్పుడేదీ వేస్ట్ కాదనేది నేటి ట్రెండ్.. చిత్తు కాగితం నుంచి ఆవు పేడ వరకూ అన్ని ఉపయోగకరమైనవే. కొన్ని రీ సైక్లింగ్ చేస్తే మరికొన్ని ప్రాసెసింగ్ చేసి మరో రకంగా వాడుకుంటున్నారు. ఇక ఈ మధ్యనే ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఓ మాట అన్నారు. ఆవు పేడకు అరబ్ దేశాల్లో భారీగా గిరాకీ ఉందని.. ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలపై సీఎం చంద్రబాబు ఇటీవల సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఆవు పేడకు దుబాయిలో భారీగా గిరాకీ ఉందని చెప్పుకొచ్చారు. దీనిపై స్వచ్ఛాంధ్ర సంస్థ పరిశీలన చేయాలని.. అవసరమైతే స్వయం సహాయక సంఘాలతో ఈ విషయం మీద చర్చించాలని సూచించారు. అయితే మన ఆవుపేడను అరబ్ దేశాలు ఏం చేస్తున్నాయ్.. ఆవుపేడకు ఎందుకంత డిమాండ్ పెరిగిందనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.కువైట్, సౌదీ అరేబియా వంటి దేశాలలో చమురు, గ్యాస్ నిల్వలు ఎక్కువ. సంపన్న దేశాలు కూడా. అయితే మన దేశం నుంచి పెద్ద మొత్తంలో ఆవు పేడను దిగుమతి చేసుకుంటున్నాయి. మరి ఆ పేడను ఏం చేసుకుంటున్నారనే సంగతికి వస్తే.. ఆవు పేడను పొడి చేసి ఎరువుగా ఉపయోగించడం వల్ల ఖర్జూర పంటల దిగుబడి పెరుగుతుందని అక్కడి శాస్త్రవేత్తలు కనిపెట్టారు. ఖర్జూర పండ్ల పరిమాణంతో పాటుగా ఉత్పత్తిని పెంచడంలో ఆవు పేడ ఎరువు బాగా పనిచేస్తుందని కనిపెట్టారంట. దీంతో కువైట్ సహా ఇతర అరబ్ దేశాలలో ఆవు పేడకు డిమాండ్ పెరిగింది. దీంతో ఆ దేశాలు మన దేశం నుంచి ఎక్కువ మొత్తంలో ఆవు పేడను దిగుమతి చేసుకుంటున్నాయి. సేంద్రీయ వ్యవసాయం, ఖర్జూర సాగులో ఉపయోగించడం కోసం ఆవు పేడకు డిమాండ్ ఏర్పడిందని నిపుణులు చెప్తున్నారు.దుబాయ్ ఇతర గల్ఫ్ దేశాలు సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతూ ఉండడంతో పాటుగా ఆవు పేడ పర్యావరణహిత, రసాయన రహిత ఎరువు కావటంతో ఆయా దేశాల్లో దీనికి డిమాండ్ అధికంగా ఉందని వివరిస్తున్నారు. ఎడారి ప్రాంతాలు కావటంతో మృత్తికా సంరక్షణ కష్టమైన విషయమని దీంతో ఖర్జూర సాగు వారికి ఇబ్బందికరంగా మారుతోందని నిపుణులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు ఎక్కువగా ఉండే ఆవు పేడ వారికి సరైన ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతోందంటున్నారు.ఆవు పేడ వినియోగం ద్వారా భూమిలో సారాన్ని పెంచడంతో పాటుగా ఉత్పత్తిని పెరగడం, అధిక తీయదనం ఇవ్వడం కూడా జరుగుతోందని అందుకే ఈ డిమాండ్ అంటున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి సుమారుగా 400 కోట్ల రూపాయల విలువైన ఆవు పేడను, దానికి సంబంధించిన ఉత్పత్తులను గల్ఫ్ దేశాలు దిగుమతి చేసుకున్నట్లు లెక్కలు చెప్తున్నాయి. ముఖ్యంగా దుబాయ్ ప్రధానమైన మార్కెట్‌గా మారిందని వెల్లడిస్తున్నాయి.

# ఏపీలో కొత్తగా మరో వంతెన నిర్మాణం.. ఆ ప్రాంతంలోనే.. చంద్రబాబు గ్రీన్ సిగ్నల్..



అమరావతి : నంద్యాల జిల్లా వాసులకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. కుందూ నదిపై వంతెన నిర్మాణానికి ఆమోదం తెలిపారు. కుందూ నదిపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. దీని స్థానంలో కొత్త వంతెన నిర్మిస్తున్నారు. అయితే నిధుల సమస్యతో పనులు సగానికి పైగా పూర్తైన తర్వాత నిలిచిపోయాయి. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ చంద్రబాబుకు కలెక్టర్ల సమావేశంలో వివరించారు. ఈ నేపథ్యంలో కొత్త వంతెన పూర్తి చేసేందుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నంద్యాల జిల్లాకు వరాల జల్లు ప్రకటించారు. అమరావతిలో కలెక్టర్ల సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో నంద్యాల జిల్లాలో పలు ప్రాజెక్టులకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. ముఖ్యంగా ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న కుందూ నదిపై వంతెన నిర్మాణానికి చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు నంద్యాలలో కుందూ నది మీద నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. దీంతో పాత వంతెన స్థానంలో.. కొత్త వంతెన నిర్మాణం చేపట్టారు. నూతన వంతెన నిర్మాణం పనులు కూడా సుమారుగా 70 శాతం పూర్తయ్యాయి. అయితే ఆ తర్వాత సమస్య వచ్చింది. దీంతో పనులు నిలిచిపోయాయి. భూసేకరణకు నిధుల సమస్య రావటంతో ప్రాజెక్టు ఆగిపోయింది.కుందూ నదిపై కొత్త వంతెన నిర్మాణంలో భూసేకరణకు రూ.3.4 కోట్లు, ఇప్పటి వరకూ చేసిన పనులకు రూ.8 కోట్లు ప్రభుత్వం నుంచి బిల్లులు రావాల్సి ఉంది. అయితే నిధులు రాకపోవటంతో వంతెన నిర్మాణం నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో ఆ మొత్తంలో నిధులను వెచ్చిస్తే వంతెన పనులు పూర్తవుతాయని నంద్యాల జిల్లా కలెక్టర్ చంద్రబాబుకు విన్నవించారు. దీంతో ఈ ప్రతిపాదనకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మరోవైపు బేతంచెర్లలో ఉన్న స్టోన్ క్రషింగ్ యూనిట్ల నుంచి భారీగా రాతిముక్కల వ్యర్థాలు విడుదలవుతున్నాయి. అవన్నీ అక్కడే పోగుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటితో ఇతర ఉత్పత్తులు తయారుచేసే యూనిట్ ఏర్పాటుకు జిల్లా అధికారులు ప్రతిపాదనలు చేశారు.మరోవైపు నంద్యాల జిల్లా యువత కోసం చంద్రబాబ పలు కీలక సూచనలు చేశారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇప్పించాలని జిల్లా అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధిలో సాంకేతికత వినియోగం పెంచాలని.. కాలానుగుణంగా వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని చంద్రబాబు సూచించారు. జిల్లాలోని రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టి మార్గాలపై అన్వేషించాలని ఆదేశించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల లబ్ధి అర్హులకు అందేలా చూడాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

# డొనాల్డ్ ట్రంప్ ఖాతాలో మరొకటి బలి



అమరావతి :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంతిఫాను 'ఉగ్రవాద సంస్థ'గా ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్ ద్వారా ఆయన ఈ విషయాన్ని తెలిపారు. దీన్ని ఎలా అమలు చేస్తారనేది స్పష్టంగా తెలియరాలేదు. అంతిఫాకు నిర్దుష్టమైన నాయకత్వం గానీ, కేంద్ర వ్యవస్థ గానీ లేదు. ఫలితంగా- డొనాల్డ్ ట్రంప్ ఎవరిని లక్ష్యంగా చేసుకుంటారన్న దానిపై సందిగ్ధత నెలకొంది."మన యూఎస్ దేశభక్తులకు ఒక శుభవార్త. 'అంతిఫా'ను, ఒక 'అనారోగ్యకరమైన, ప్రమాదకరమైన, తీవ్రవాద వామపక్ష విపత్తు'గా, ఒక పెద్ద ఉగ్రవాద సంస్థగా గుర్తిస్తున్నాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీనికి నిధులు సమకూరుస్తున్న వారిపై అత్యున్నత చట్టపరమైన ప్రమాణాలు, పద్ధతులకు అనుగుణంగా దర్యాప్తు చేయాలని సిఫార్సు చేస్తాను. త్వరలో దీనికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేస్తాను.. అని ఆయన తన పోస్ట్‌లో రాశారు.రాజకీయ హింసను ప్రేరేపించే వామపక్ష సంస్థలను ఎదుర్కోవడంలో భాగంగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే అనేక చర్యల్లో ఇది ఒకటని వైట్‌హౌస్ అధికారి ఒకరు తెలిపారు. కన్జర్వేటివ్ కార్యకర్త చార్లీ కిర్క్ హత్య తర్వాత ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అప్పట్లో ఓవల్ ఆఫీస్ నుండి చేసిన ప్రసంగంలోనూ ఈ విషయాన్ని ప్రస్తావించారు. కిర్క్ హత్యను వామపక్ష సమన్వయ ప్రయత్నంగా అభివర్ణించారు. ఈ హింసాత్మక పరిస్థితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అప్పట్లో తేల్చి చెప్పారు ట్రంప్.దీనికి అనుగుణంగా తాజా ప్రకటన చేశారు ట్రంప్. కాగా- అసమ్మతిని అణచివేయడానికి ఒక సాకు ఆంతిఫాను చూపిస్తోన్నారని డెమొక్రాట్లు విమర్శిస్తోన్నారు. నిజానికి- తన మొదటి పదవీకాలంలోనే ట్రంప్ అంతిఫాను ఉగ్రవాద సంస్థగా గుర్తించేందుకు చర్యలు తీసకున్నారు గానీ అప్పట్లో అది సాధ్యపడలేదు. అప్పటి అటార్నీ జనరల్ విలియం బార్.. ఈ సంస్థను దేశీయ ఉగ్రవాదిగాగా పేర్కొన్నారు.అంతిఫా అనేది వామపక్ష, యాంటీ- ఫాసిస్ట్, యాంటీ- రేసిస్ట్ సంస్థ. దీనికి ఓ నాయకత్వం అంటూ ఏదీ లేదు. ఈ సంస్థ చేపట్టే కార్యకలాపాలను ఓ సామాజిక ఉద్యమగా చెబుతుంటారు అమెరికన్లు. విదేశీ ఉగ్రవాద సంస్థలకు ఆంతిఫా సహకరిస్తుంటుందనే ఆరోపణలు ఉన్నప్పటికీ.. దీనికి సంబంధించిన ఎటువంటి సాక్ష్యాధారాలు లేవనీ సీఎన్ఎన్ పేర్కొంది. ఒక వికేంద్రీకృత ఉద్యమ సంస్థగా అభివర్ణించింది.ఆంతిఫాకు ఛైర్మన్ వంటి నాయకత్వం గానీ, ప్రధాన కార్యాలయం అంటూ ఏదీ లేదు. అవసరం వచ్చినప్పుడు మాత్రం వేల సంఖ్యలో ఆంతిఫా కార్యకర్తలు గుమిగూడుతుంటారు. అజెండాకు అనుగుణంగా ఉద్యమిస్తుంటారు. అంతిఫాను భయంకర ఉగ్రవాద సంస్థగా, ఇటువంటి సామాజిక సమూహాలు ఇంకా చాలా ఉన్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. వాటిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# దసరాకు ముందే ఏపీలో 26రైల్వే ప్రాజెక్టులు, 11కీలక రైల్వే లైన్లతో పెద్ద పండుగ!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే ప్రగతికి అటు కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రధానంగా దృష్టి సారిస్తోంది. ఏపీలోని ప్రతి నియోజకవర్గాన్ని రైల్వే నెట్వర్క్ తో అనుసంధానం చేయడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోంది. ఏపీలోని కూటమి ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాలను మాత్రమే కాకుండా రైల్వే వ్యవస్థను కూడా పటిష్టం చేయాలని ప్రణాళికలను రూపొందిస్తోంది.మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి 11కీలక మార్గాలలో కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి సంబంధించి డిపిఆర్ లు తయారు చేసే పనులలో ప్రస్తుతం ప్రభుత్వ నిమగ్నమైంది. మచిలీపట్నం నర్సాపురం, ఒంగోలు దొనకొండ, దూపాడు బేతంచెర్ల వంటి కీలక మార్గాలలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం తన వంతుగా ప్రయత్నం చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 1960 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న 26 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన డి పి ఆర్ లు సిద్ధం చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైళ్ల రద్దీని నివారించడానికి, ప్రజలకు మరింత మెరుగైన రైల్వే సేవలను అందించడానికి అవసరమైన ప్రాంతాలలో కొత్త రైల్వే లైన్ లను నిర్మించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ క్రమంలోనే రైల్వే శాఖ రాష్ట్రంలో మొత్తం 11మార్గాలలో కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి ప్రాధాన్యతను ఇస్తుంది.ఈ మార్గాలలో గతంలోనే సర్వేలను పూర్తి చేసిన ప్రభుత్వం రైల్వే బోర్డు ఆమోదంతో డిపిఆర్ లను రూపొందిస్తోంది. ఏపీకి సంబంధించి మచిలీపట్నం నరసాపురం, ఒంగోలు దొనకొండ, దూపాడు బేతంచెర్ల, మచిలీపట్నం రేపల్లె, బాపట్ల రేపల్లె, పాలసముద్రం నారాయణపురం, కాచిగూడ- చిట్యాల- జగ్గయ్యపేట, కొండపల్లి సత్తుపల్లి, కొత్తగూడెం కిరండోల్, వంటి కొత్త ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంది.హైదరాబాద్ బెంగళూరు హై స్పీడ్ కారిడార్ లో ఏపీ మీదుగా మూడు వందల కిలోమీటర్లు, హైదరాబాద్ చెన్నై కారిడార్ లో 464 కిలోమీటర్ల డి పి ఆర్ ల పై కూడా ప్రస్తుతం కసరత్తు జరుగుతుంది. ఇదిలా ఉంటే విశాఖపట్నం విజయవాడ, హైదరాబాద్ చెన్నై మార్గాలలో సరుకు రవాణా రైళ్ల రాకపోకలు పెరుగుతున్నాయి. దీంతో ఈ మార్గాలలో మూడు నాలుగు లైన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది రైల్వే.సింహాచలం నుండి కొత్తవలస వరకు ఐదు, ఆరు లైన్ల డి పి ఆర్ లు కూడా రెడీ చేస్తున్నారు. మొత్తం డిసెంబర్ వరకు 26 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్ లను పూర్తిచేసి వాటిని పరిశీలించి ఆమోదించి కార్య క్షేత్రంలోకి దిగాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. సింహాచలం నుండి కొత్తవలస వరకు ఐదు, ఆరో లైన్ల డీపీఆర్‌లు కూడా సిద్ధమవుతున్నాయి.మొత్తం 26 ప్రాజెక్టుల డీపీఆర్‌లను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అదేవిధంగా గుంతకల్లు- పేరేచర్ల- మంగళగిరి వద్ద బైపాస్ లైన్లు, కొత్తవలస అనకాపల్లి మధ్య బైపాస్ లైన్, గోపాలపట్నం దువ్వాడ మధ్య మూడు నాలుగో లైన్లు, సూళ్లూరుపేట గూడూరు మధ్య మూడు నాలుగో లైన్లు, కాజీపేట విజయవాడ మధ్య నాలుగో లైన్, విజయవాడ గూడూరు మధ్య నాలుగో లైను, గుంతకల్లు బళ్లారి మధ్య నాలుగో లైను వంటి అనేక రైల్వే ప్రాజెక్టులు ప్రస్తుతం ఈ జాబితాలో ఉన్నాయి.

# కాచిగూడ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్‌లో భారీ మార్పులు



అమరావతి :దేశవ్యాప్తంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య మరింత పెరుగుతోంది. ఈ సెమీ హైస్పీడ్ రైళ్ల సర్వీసులను కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ప్రయాణికులకు మరింత చేరువ చేస్తోంది. కొత్త కొత్త మార్గాల్లో వాటిని నడిపిస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 150 రైళ్లు పట్టాలెక్కాయి. వేర్వేరు రాష్ట్రాలు/నగరాల మధ్య పరుగులు పెడుతున్నాయి.కాచిగూడ- యశ్వంత్ పూర్ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్ ప్రెస్ షెడ్యూల్ లో దక్షిణ మధ్య రైల్వే అధికారులు మార్పులు చేర్పులు చేశారు. ఇవి- డిసెంబర్ 4వ తేదీ నుంచి అమలులోకి రాను న్నాయి. ప్రయాణికుల నుంచి అందిన విజ్ఞప్తులు, సూచనలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకు న్నారు. ఈ మార్పులను నోటిఫై చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మార్పునకు అనుగుణంగా ప్రయాణికులు తమ టికెట్లను బుక్ చేసుకోవలని కోరారు.ప్రస్తుతం కాచిగూడ- యశ్వంత్ పూర్ 20703/20704 వందే భారత్ ఎక్స్ ప్రెస్.. బుధవారం మినహా మిగిలిన అన్ని రోజులూ ప్రయాణికులకు అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే.ఇకపై ఈ ఎక్స్ ప్రెస్ బుధవారం కూడా అందుబాటులోకి రానుంది. బుధవారానికి బదులుగా శుక్రవారం ఈ ఎక్స్ ప్రెస్ రాకపోకలు సాగిం చబోదు. డిసెంబర్ 4వ తేదీ నుంచి ఈ మార్పు అమలు లోకి రానుంది.ప్రస్తుతం బుధవారం మినహా మిగిలిన రోజుల్లో తెల్లవారు జామున 5:45 నిమిషాలకు కాచిగూ డ నుంచి బయలుదేరే నంబర్ 20703 వందే భారత్ ఎక్స్ ప్రెస్.. మధ్యాహ్నం 2 గంటలకు యశ్వంత్ పూర్ కు చేరుకుంటుంది. యశ్వంత్ పూర్ నుంచి మధ్యాహ్నం 2:45 నిమిషాలకు బయలుదేరే నంబర్ 20704 వందే భారత్ ఎక్స్ ప్రెస్ రాత్రి 11 గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది.

# మద్యంపై ఏపీ మండలిలో హాట్ డిబేట్



అమరావతి :రాష్ట్రంలో మద్యం కుంభకోణం సంచలనం రేపుతోంది. ఈ కేసులో ఇప్పటికే పలు అరెస్టులు సంభవించాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, లోక్ సభ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. ప్రస్తుతం ఆయన విచారణను ఎదుర్కొంటోన్నారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, బూనేటి చాణక్య, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెరుకూరి వెంకటేశ్ నాయుడు, బాలాజీ యాదవ్, నవీన్‌కృష్ణ పోలీసుల కస్టడీలో ఉన్నారు.ఈ కేసు.. తాజాగా శాసన మండలి సమావేశాల్లో చర్చకు వచ్చింది. ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్ఆర్సీపీ సభ్యులు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు. బెల్ట్ షాపులు, మద్యం పాలసీ, లిక్కర్ కుంభకోణం, రేట్లు, అమ్మకాలు, రవాణా వంటి అంశాలపై ఆయన బదులిచ్చారు.గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం చోటు చేసుకుందని కొల్లు రవీంద్ర అన్నారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. మద్యం విషయంలో అంతా మంచి జరిగిందని వైఎస్సార్సీపీ చెప్పుకోవడం సిగ్గుచేటు అని ఆయన ఎదురుదాడికి దిగారు. మద్యం కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోందని, త్వరలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.మద్యం దుకాణదారులు తప్పుచేస్తే వారిపై భారీగా జరిమానా విధించేలా పాలసీని రూపొందించి అమలు చేస్తోన్నామని కొల్లు రవీంద్ర అన్నారు. రెండోసారి తప్పు చేస్తే లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. నాసిరకం మద్యం విక్రయించినా, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సరఫరా పర్యవేక్షణకు పటిష్ట వ్యవస్థను ఏర్పాటు చేశామని, అత్యంత పారదర్శకంగా లిక్కర్ పాలసీని అమలుచేస్తున్నామని కొల్లు రవీంద్ర చెప్పారు.తమ ప్రభుత్వం అమలుచేసే మద్యం పాలసీని పక్క రాష్ట్రాలు సైతం అధ్యయనం చేయడానికి ముందుకొస్తోన్నాయని ఆయన పేర్కొన్నారు. మద్యాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వం ఎప్పుడూ చూడట్లేదని, దీని నియంత్రణకు తమ ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నాసిరకం మద్యం అమ్మినవారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో మద్యం వల్ల మరణాలు నమోదు కాలేదని ఓ ప్రశ్నకు కొల్లు రవీంద్ర బదలిచ్చారు.

# ఏపీ శాసన మండలిలో రచ్చ రచ్చ.. ఆ విషయంపై డైలాగ్ వార్ !




అమరావతి : ఏపీలో పొలిటికల్ హీట్ మళ్లీ మొదలైంది. అటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈరోజు ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యాయి. శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. వివిధ అంశాలపై సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తగా, మంత్రులు సమాధానాలు ఇస్తూ సభ కొనసాగుతుంది. ఇటు శాసన మండలిలో సమావేశాలు ప్రారంభం అవ్వగా కూటమి నేతలు.. వైసీపీ నేతల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది.వైసీపీ సభ్యులు యూరియా కొరత, రైతుల సమస్యలపై చర్చ జరపాలని పట్టుబట్టారు. ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తర్వాత ఏ అంశంపైనా చర్చకు సిద్ధమని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. యూరియా, వ్యవసాయ ఉత్పత్తులపై ఎన్ని గంటలైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అయినా వైసీపీ సభ్యులు వెనక్కి తగ్గక ఆందోళనను కొనసాగించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇస్తున్నప్పటికీ సభలో గందరగోళం నెలకొంది. దీనితో మండలి సమావేశాలను ఒకసారి వాయిదా వేశారు. ఐదు నిమిషాల తర్వాత మళ్లీ సమావేశాలు పునఃప్రారంభమయ్యాయి.మళ్లీ సభ ప్రారంభమైన తర్వాత ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, యూరియా సమస్య అత్యవసరమైందని, రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. "ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంటే ఆలస్యం ఎందుకు? రైతులు ఈ చర్చ కోసం ఎదురుచూస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.బీఏసీలో చర్చించిన తర్వాత యూరియా అంశాన్ని తీసుకుంటామని ఛైర్మన్ స్పష్టం చేశారు. శుక్రవారం ఈ అంశంపై విస్తృత చర్చ ఉంటుందని ప్రకటించినా వైసీపీ సభ్యులు తమ ఆందోళనను కొనసాగించారు. ఫలితంగా సభలో మళ్లీ గందరగోళం నెలకొని రెండోసారి సమావేశాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ప్రభుత్వం తరఫున మంత్రులు మాట్లాడుతూ, రైతుల సమస్యలపై చర్చించేందుకు ఎలాంటి వెనుకంజ వేయబోమని అన్నారు. అవసరమైతే రాత్రంతా చర్చించేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే ప్రతిపక్షం గందరగోళానికి పాల్పడటం వల్ల సభ సజావుగా సాగడం కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే మళ్లీ శాసన మండలి తిరిగి ప్రారంభం అయ్యింది

# పక్కా ప్లాన్ తో ఓట్ల చోరీ-సాఫ్ట్ వేర్‌తో డిలీట్-బీఎల్వోకూ తెలియకుండా..!




న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇవాళ బయటపెట్టిన కర్నాటక ఓట్ల చోరీ సంచలనం రేపుతోంది. రాహుల్ చెప్పిన దాని ప్రకారం ఓట్ల చోరీ పక్కా వ్యూహంతోనే జరుగుతున్నట్లు అర్థమవుతోంది. వాస్తవానికి ఒకరిని ఓటర్ల జాబితాలో చేర్చాలన్నా, లేదా తొలగించాలన్నా బూత్ లెవెల్ అధికారుల పాత్ర తప్పనిసరి. కానీ కర్నాటకలో మాత్రం వారికి తెలియకుండానే భారీ సంఖ్యలో ఓట్లు తొలగించడం, హ్యాకింగ్ తరహాలో ప్రత్యేక సాఫ్ట్ వేర్లను వాడటం చూస్తే అక్కడ ఏం జరిగిందో ఇట్టే తెలుస్తోంది.కర్నాటకలోని అలంద్ నియోజకవర్గంలో దాదాపు 6 వేల ఓట్లను, అదీ మైనార్టీల ఓట్లను లక్ష్యంగా చేసుకుని భారీ కుట్ర జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే ఇందుకు వాడిన పద్ధతి మాత్రం చర్చనీయాంశమవుతోంది. ఇలా ఓట్ల చోరీకి వారు ఎంచుకున్న సమయం తెల్లవారు జామున 4 గంటలుగా తేలింది. అలాగే ఈ ఓట్ల చోరీకీ స్థానిక బూత్ లెవెల్ అధికారులకూ ఎలాంటి సంబంధం లేదని తేలింది. తనకు తెలియకుండానే ఇలా తన పరిధిలోని ఓట్లు తొలగించినట్లు బూత్ లెవెల్ అధికారి చెప్పిన మాటల్ని రాహుల్ ప్రదర్శించారు.అలాగే ఓట్ల చోరీ చేసిన వారు ఇతర రాష్ట్రాల నుంచి హ్యాకింగ్ తరహాలో ప్రత్యేక సాఫ్ట్ వేర్ వాడి వీటిని తొలగించినట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. దీంతో స్థానిక బూత్ లెవెల్ అధికారులకు తమ లాగిన్ నుంచి ఈ ఓట్లు ఎలా తొలగింపుకు గురయ్యాయో అర్థం కాలేదు. కాల్ సెంటర్ తరహాలో ఈ కుట్రకు పాల్పడ్డారని రాహుల్ ఆరోపించారు. అలాగే ఈ ఓట్ల తొలగింపుపై దర్యాప్తు చేపట్టిన కర్నాటక సీఐడీ విభాగం ఆరోపణల్ని నిర్ధారించింది. వీటిని సీఈసీ జ్ఞానేష్ కుమార్ దృష్టికి అధికారికంగా తీసుకెళ్లింది. అయినా సీఈసీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విశేషం.మహారాష్ట్రలోని రాజూర్ నియోజకవర్గంలో కర్నాటకలోని అలంద్ నియోజకవర్గానికి విరుద్ధంగా 6850 ఓట్లను జాబితాలో చేర్చినట్లు రాహుల్ ఆరోపించారు. దీనికి వాడిన పద్ధతి కూడా అలంద్ తరహాలోనే ఉన్నట్లు తెలిపారు. స్థానిక బూత్ లెవెల్ అధికారులకు తెలియకుండా వేరే రాష్ట్రాల నుంచి సాఫ్ట్ వేర్ సాయంతో ఇలా ఓట్లను యాడ్ చేసినట్లు రాహుల్ తెలిపారు. రాబోయే 2-3 నెలల్లో ఇలా తాము ఒక్కో రాష్ట్రం, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల వివరాలు బయటపెడతామని, వాటికి ఈసీ సమాధానం చెప్పకపోతే దేశంలో యువతకే ఓట్ల చోరీపై అవగాహన వచ్చేస్తుందని రాహుల్ తెలిపారు.

# Union Minister ML Khattar Announces Rs 5,000 Diwali Incentive For...



Union Minister Manohar Lal Khattar on Wednesday announced that all workers engaged at Delhi's three landfill sites will receive a special incentive of Rs 5,000 each ahead of Diwali. Speaking at the Bhalswa landfill, Khattar said he has taken personal responsibility for the cleanup of the site and urged the Delhi Government to actively collaborate with relevant organisations to accelerate the process.In a post on X, the Union minister shared a post in Hindi, saying, "Honourable Prime Minister Shri Narendra Modi ji has paved a new path of national service through the 'Swachh Bharat Mission'. Today, on the occasion of his birthday, numerous programs focused on cleanliness and service are being organised across the country."The post further read, "Today, during #SwachhataHiSeva2025, two important decisions have been taken for all workers operating at the three landfill sites in Delhi — whether they are MCD employees, sanitation workers, or drivers."The three landfill sites in Delhi include Bhalswa, Ghazipur and Okhla. According to the post, each worker will receive a special incentive of Rs 5,000 ahead of Diwali, and arrangements will be made for free health check-ups. The safety and respect of all these workers, who contribute with their dedication and hard work to the 'Swachh Bharat Abhiyan', is our true service, it added.Additionally, Khattar noted that there are approximately 1,470 legacy waste sites across the country, with Delhi alone accounting for three major ones. "I have personally taken responsibility for cleaning the Bhalswa site and have requested the Delhi Government to take charge of each site by partnering with organisations to carry out systematic cleanup drives," he said.He also stated that the Delhi Development Authority (DDA) will play a key role in providing necessary land and logistical support for the cleanup efforts. "The DDA will assist with land-related requirements and is ready to support the cleaning drive," he added.The minister also said that 25 acres of land have already been cleared, including 5 acres of bamboo clusters and 20 acres being used in cleaning work. He further explained that, while both legacy and fresh waste are currently being processed together, a decision has been made to process them separately in the future to improve efficiency.

# Coloured Photos, Serial Numbers On Machines: Election Commission Revamps EVMs for Better Clarity

The Election Commission of India (ECI) has rolled out a new ballot paper format for Electronic Voting Machines (EVMs), beginning with the Bihar assembly elections. The move aims to simplify the voting process and reduce confusion at polling booths.Under Rule 49B of the Conduct of Elections Rules, 1961, candidates' photographs will now appear in colour, occupying nearly three-fourths of the photo space for easier recognition. Earlier, ballot papers either lacked photos or carried small black-and-white versions, often making identification difficult.Another key change is the larger and more prominent display of candidate serial numbers, designed to help voters quickly locate and identify their preferred candidates.Previously, ballot papers carried only the candidate's name, party symbol, and serial number. With the revised format, voters will now have clearer, more accessible information, boosting confidence in the electoral process.According to the ECI, these updates reflect its commitment to modernising election procedures and addressing challenges faced by voters during polling. Officials believe the changes will ensure smoother voting and reinforce transparency in India's democratic system.

# Rajinikanth On Large Gatherings At Thalapathy Vijay's TVK Event

Tamil superstar Rajinikanth has refused to comment related to Thalapathy Vijay's political gatherings which have hogged a lot of attention in the recent times.Speaking to reporters in Coimbatore, Rajinikanth gave an update about his next movie Jailer 2. He stated that the shooting for the movie will take place in Palakkad, Kerala, over six days and is expected to be completed by June or July.He was asked by reporters if the large crowds that actors attract translate into votes. The question was related to Vijay pulling huge crowds at his rallies. In response, Rajinikanth said "no comments".Tamilaga Vettri Kazhagam (TVK) president and popular actor Vijay started his 98-day political tour across Tamil



Nadu last Saturday in Trichy. The city came alive as thousands of fans lined the streets to greet their beloved star with cheers, applause, and heartfelt gifts. Viral visuals on social media captured Vijay inside a van, flanked by tight security, waving to an enthusiastic crowd trailing his vehicle. The atmosphere was electric, with fans showering him with tokens of admiration.It is interesting to note that Rajinikanth too had plans to foray into politics and for close to two decades, he had kept his rivals on their toes. In the end, he decided not to take a plunge, citing age and health issues.On the other hand, Rajinikanth has teamed up with Nelson again for Jailer 2. SJ Suryah, Suraj Venjaramoodu, Ramya Krishnan, Yogi Babu, and others are in the cast.Also, it has an extended cameo of Malayalam superstar Mohanlal, Kannada actor Shivaraj Kumar, Telugu actor Nandamuri Balakrishna and Hindi actor Mithu Chakraborty.

# Court Orders CCTV Footage Preservation In Fatal Dhaula Kuan BMW Crash Involving Navjot Singh



The Patiala House Court has directed authorities to preserve CCTV footage linked to the September 14 BMW crash in Dhaula Kuan that killed Finance Ministry official Navjot Singh and left his wife, Sandeep Kaur, critically injured. The order came on a plea filed by the accused, Gaganpreet Kaur, whose bail petition is also under consideration. The matter will be heard on Thursday Senior advocate Ram esh Gupta is representing Gaganpreet, who faces charges under the Bharatiya Nyaya Samhita for culpable homicide, rash driving, and evidence tampering. Her legal team has stressed the importance of securing CCTV footage from the accident site to establish a clear sequence of events.According to investigators, Gaganpreet admitted to panicking after the crash and driving the victims nearly 20 km away to Nulife Hospital in GTB Nagar, bypassing closer medical facilities such as RR Hospital, RML, DDU, and AIIMS. She told police she trusted Nulife due to previous treatment experiences during the pandemic.Her husband, Parikshit Kakkar, has also been questioned. He claimed ignorance about the circumstances of the accident and said Gaganpreet only informed him later that she had taken the victims to the hospital.Navjot Singh's family has raised serious concerns about the delay in seeking immediate treatment at nearby hospitals. Police are now cross-verifying Parikshit's statements with other evidence, including CCTV and witness accounts.The case continues to draw attention as the court weighs the bail plea, the evidence preservation request, and the broader implications of Gaganpreet's conduct following the fatal crash.

# AAP's Saurabh Bharadwaj Challenges Suryakumar Yadav Over Pahalgam Tribute

India's thrilling seven-wicket victory over Pakistan in the Asia Cup should have been remembered purely for cricket. But the post-match dedication by skipper Suryakumar Yadav has sparked a political storm.Moments after the win, Yadav said the triumph was for the victims of the Pahalgam terror attack-a gesture that drew applause from some quarters but sharp criticism from AAP leader Saurabh Bharadwaj .Bharadwaj wasn't impre ssed. At a press briefing, he dismissed the dedication as hollow. "If you, the BCCI, and the ICC really have courage, donate your earnings from broadcasting rights and advertisements to the 26 widows of Pahalgam. Only then will we believe your words," he challenged.The game itself wasn't free from drama. Players from both sides




skipped the traditional handshake. Even at the toss, Yadav and Pakistan's Salman Ali Agha avoided the courtesy. After the match, Yadav and Shivam Dube headed straight to the dressing room while the Pakistani squad lingered on the field.This tension played out against the backdrop of heated calls for India to boycott sporting ties with Pakistan after the April 22 attack in Pahalgam that killed 26 civilians. The government allowed the match to proceed, with Union minister Manohar Lal insisting that cricket and security issues must remain separate. Bharadwaj doubled down, accusing Yadav and cricket authorities of empty symbolism. "It is embarrassing to make such false claims of dedication without real contribution," he said.For now, neither Yadav nor cricketing bodies like the BCCI or ICC have responded. But the controversy underscores how cricket between India and Pakistan often carries stakes that go far beyond the scoreboard-where every word, or gesture, is open to political scrutiny.

# Shah Rukh Khan Attends Premiere Of Aryan Khan's Directorial Debut, The Ba**ds of Bollywood

Bollywood superstar Shah Rukh Khan turned heads in Mumbai as he attended the grand premiere of his son Aryan Khan's directorial debut, The Ba**ds of Bollywood*. Dressed in a sharp deep-blue suit and sporting a sling on his arm, Shah Rukh posed for the paparazzi with his trademark charm.The evening was a true family affair. Gauri Khan dazzled in an elegant blue gown, perfectly complementing Shah Rukh, while Suhana Khan stood out in a radiant yellow ensemble. The youngest member of the family, AbRam, stole hearts with his bright smile as he posed between his parents and sister.Aryan, who has now stepped into filmmaking, was seen actively participating in the evening—clicking pictures, recording candid moments, and even capturing his father's interaction with the media. For Shah Rukh, the occasion carried both professional pride and personal joy, as his son marked an important milestone in his creative journey.The Ba**ds of Bollywood*, Aryan's debut project, premieres on Netflix on September 18. The satirical drama takes a witty, sharp look at the world of Hindi cinema. The series features a powerful cast, including Lakshya and Sahher Bamba in lead roles, alongside Bobby Deol, Mona Singh, Manoj Pahwa, Manish Chaudhari, Raghav Juyal, Gautami Kapoor, Vijayant Kohli, and Anya Singh.At a preview event last month, Shah Rukh Khan had spoken emotionally about his deep gratitude toward Mumbai, the city that shaped his career. "Main bahut bahut shukraguzaar hoon, iss Mumbai ki paavan dharti ka... Aur aaj bahut special day hai kyunki yahin par mera beta apna pehla kadam rakh raha hai," he said.The premiere was not just the unveiling of a new show but a moment of passing the torch, as Aryan



Khan began his creative journey under the proud gaze of his father—on the same soil that made Shah Rukh a star.

# CBSE Makes 75% Attendance and Internal Exams Mandatory for Results



The Central Board of Secondary Education (CBSE) has emphasised that internal assessments are crucial for student evaluations. Without regular school attendance, these assessments cannot be conducted. On Monday, the board noted that if a student's internal assessment records are missing, their results cannot be declared. Additionally, students must maintain at least 75% attendance, as highlighted in an August circular to schools.Internal assessments form a mandatory part of the evaluation process under the National Education Policy (NEP) 2020. This is a two-year process, and students who do not attend school regularly cannot be assessed internally. Consequently, their results will not be declared, and they will fall into the 'Essential Repeat Category,' according to CBSE.Students placed in the 'Essential Repeat Category' have failed to clear board exams and cannot take compartment exams if they fail more than two subjects in Class X or one subject in Class XII. They must retake the board exams after a year to pass Class X or XII. The CBSE clarified that Classes X and XII are two-year programmes involving Classes IX and X, and Classes XI and XII.Jaidev Ghosh, principal of South Point High School, stated that this ensures students cannot skip classes or internal exams and then appear for board exams suddenly. Internal exams contribute to final term marks in many schools. "The final term reflects scores from tests throughout the year," said Satabdi Bhattacharjee, principal of The Newtown School.At South Point, three examinations are conducted in Class X with weightage given to each for final marks calculation. Ghosh mentioned that continuous evaluation is integral to CBSE's curriculum, preparing students for board exams through multiple tests.In CBSE schools, students must pass both theory and practical exams separately to clear board exams. Madhumita Sengupta, principal of BDM International, explained that internal assessments include written exams by schools, projects throughout the year, and daily activities like homework.The CBSE provides guidelines for schools to implement regulations ensuring regular student attendance and participation in daily learning processes. Bhattacharjee noted that the board emphasises schooling, attendance, and experiential learning significantly.This approach aims to ensure students engage consistently with their education rather than sporadically attending classes or relying solely on final examinations for assessment.

# Why Donald Trump Has Designated Antifa as a 'Major Terrorist Organisation'



US President Donald Trump announced plans to label 'Antifa' as a "major terrorist organization." This term refers to various far-left groups opposing fascism. Trump has considered this move since his first term. He stated, "I am pleased to inform our many U.S.A. Patriots that I am designating ANTIFA, A SICK, DANGEROUS, RADICAL LEFT DISASTER, AS A MAJOR TERRORIST ORGANIZATION."Antifa is not a single entity but a network of militant groups opposing fascists and neo-Nazis. These groups often engage in protests and demonstrations against such ideologies. Due to its lack of formal structure or leadership, it remains unclear how the administration would classify it as a terrorist organization.The White House has yet to clarify how it plans to implement this classification. The absence of a centralised leadership makes it challenging to designate Antifa as a terrorist group. Former FBI director Christopher Wray noted in 2020 that Antifa is more of an ideology than an organisation.Fascism is an authoritarian political ideology linked with ultranationalism and often associated with the far right. It typically features a dictatorial leader who uses military power to suppress opposition. Adolf Hitler and Benito Mussolini are two historical figures most commonly associated with fascism.Mussolini led Italy's National Fascist Party, symbolised by an eagle holding a fasces—a bundle of rods with an axe. Known as Il Duce, Mussolini was instrumental in shaping fascist ideology alongside Hitler in Germany.Senator Bill Cassidy supported Trump's decision, stating: "Antifa seized upon a movement of legitimate grievances to promote violence and anarchy, working against justice for all." In July 2019, Cassidy and Senator Ted Cruz introduced a Senate resolution condemning Antifa's violent acts and seeking its designation as a domestic terror organisation.

# Protecting Those Who Destroyed Democracy

## Rahul Gandhi Attacks CEC Gyanesh Kumar


In a fiery and much-hyped press conference on Thursday, Leader of Opposition in Lok Sabha, Rahul Gandhi, alleged a systematic, software-driven conspiracy to delete millions of voters from electoral rolls across India, specifically targeting Congress supporters. While stopping short of dropping what he had previously termed a "hydrogen bomb" of evidence, Gandhi presented what he called "100 per cent proof" from a constituency in Karnataka and directly accused the Chief Election Commissioner of complicity."Some group of people have been targeting millions of voters for deletion across India," Gandhi declared at the press conference in Delhi. He asserted that his claims were not mere allegations but verifiable facts. "I am not going to say anything on this stage that is not backed up by 100 per cent truth... I am somebody who loves my country, I love my constitution, I love the democratic process, and I am protecting that process."As a case study, Gandhi detailed alleged irregularities in the Aland constituency of Karnataka during the 2023 elections. He claimed that a targeted operation was uncovered there by sheer coincidence."In Aland, 6018 applications were filed impersonating voters. The people who filed these applications actually never filed them," Gandhi explained. "What happened was that the booth-level officer there noted that her uncle's vote was deleted, so she checked who deleted her uncle's vote, and she found that it was a




neighbour... She asked her neighbour, but they said I did not delete any vote. Neither the person deleting the vote nor the person whose vote was deleted knew. Some other force hijacked the process and deleted the vote." According to the Congress leader, the deletion requests were automated using sophisticated software. "The filing was done automatically using software. Mobile numbers from outside Karnataka, from different states, were used to delete numbers in Aland, and it was done targeting Congress voters," he stated.In his most direct and serious accusation, Gandhi targeted the head of the country's electoral body. "The Chief Election Commissioner of India is protecting the people who have destroyed Indian democracy," he said, leveling a grave charge against the constitutional authority.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# యూఏఈపై పాక్ విజయం.. మళ్లీ భారత్‌తో సై!



ఆసియా కప్ 2025 టోర్నీలో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. గ్రూప్-ఏలో భాగంగా బుధవారం యూఏఈతో జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పాకిస్థాన్ 41 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో గ్రూప్-ఏ నుంచి రెండో జట్టుగా పాకిస్థాన్ సూపర్-4కు అర్హత సాధించింది. దాంతో సూపర్-4లో భారత్‌తో మరోసారి పాకిస్థాన్ తలపడనుంది. ఆదివారం దుబాయ్ వేదికగా ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 పరుగులు చేసింది. ఫకార్ జమాన్(36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. షాహిన్ షా అఫ్రిది(14 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. యూఏఈ బౌలర్లలో జునైద్ సిద్దిక్(4/14) నాలుగు వికెట్లు తీయగా.. సిమ్రంజిత్ సింగ్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. ధ్రువ్ పరషార్ ఒక వికెట్ తీసాడు. ఆఖరి ఓవర్‌లో షాహిన్ షా అఫ్రిది దూకుడుగా ఆడి 18 పరుగులు పిండుకోవడం పాకిస్థాన్‌కు కలిసొచ్చింది. ఈ ఓవరే మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.అనంతరం యూఏఈ 17.4 ఓవర్లలో 105 పరుగులకు ఆలౌటైంది. రాహుల్ చోప్రా(35 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 35), ధ్రువ్ పరాషర్(23 బంతుల్లో ఫోర్‌తో 20) టాప్ స్కోరర్‌గా నిలిచారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది(2/16), హ్యారీస్ రౌఫ్(2/19), అబ్రర్ అహ్మద్(2/13) రెండేసి వికెట్లు తీయగా.. సైమ్ అయుబ్, సల్మాన్ అఘా చెరో వికెట్ పడగొట్టారు.

# అంపైర్‌కు తీవ్ర గాయం.. బంతితో కొట్టిన పాక్ ఆటగాడు!



ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్థాన్-యూఏఈ మ్యాచ్‌లో దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. ఫీల్డ్ అంపైర్ రుచిర పల్లియగురుగే తీవ్రంగా గాయపడ్డాడు. పాకిస్థాన్ వికెట్ కీపర్ మహమ్మద్ హ్యారీస్ విసిరిన త్రో అంపైర్ రుచిర చెవి భాగంలో బలంగా తాకింది. దాంతో అతను నొప్పితో విలవిలలాడాడు. వెంటనే ఫిజియోలు వచ్చి ప్రథమ చికిత్స అందించినా.. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో అంపైర్ రుచిర మైదానం వీడాడు.యూఏఈ ఇన్నింగ్స్ సందర్భంగా సైమ్ అయుబ్ వేసిన 6వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని యూఏఈ బ్యాటర్ ధ్రువ్ పరాషర్ వదిలేసాడు. బంతిని అందుకున్న కీపర్ మహమ్మద్ హ్యారీస్.. వెంటనే బౌలర్ సైమ్ అయుబ్ వైపు విసిరేసాడు. అప్పటికే సైమ్ అయుబ్ అంపైర్ వెనక్కి వెళ్లిపోయాడు. బంతి నేరుగా అంపైర్ రుచిర చెవికి బలంగా తాకింది. దాంతో మైదానం వీడేందుకు సిద్దమైన అంపైర్ రుచిరకు మహమ్మద్ హ్యారీ క్షమాపణలు చెప్పాడు.ఉద్దేశపూర్వకంగా చేయకపోయినా.. తన వల్లే గాయమైందని భావించి అంపైర్‌కు క్షమాపణలు చెప్పాడు. అంపైర్ రుచిర స్థానంలో గజి సోహెల్ అంపైర్‌గా బాధ్యతలు చేపట్టాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ 41 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 పరుగులు చేసింది. ఫకార్ జమాన్(36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో రాణించగా.. షాహిన్ షా అఫ్రిది(14 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. యూఏఈ బౌలర్లలో జునైద్ సిద్దిక్(4/14) నాలుగు వికెట్లు తీయగా.. సిమ్రంజిత్ సింగ్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు. ధ్రువ్ పరషార్ ఒక వికెట్ తీసాడు.అనంతరం యూఏఈ 17.4 ఓవర్లలో 105 పరుగులకు ఆలౌటైంది. రాహుల్ చోప్రా(35 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 35), ధ్రువ్ పరాషర్(23 బంతుల్లో ఫోర్‌తో 20) టాప్ స్కోరర్‌గా నిలిచారు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది(2/16), హ్యారీస్ రౌఫ్(2/19), అబ్రర్ అహ్మద్(2/13) రెండేసి వికెట్లు తీయగా.. సైమ్ అయుబ్, సల్మాన్ అఘా చెరో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో గ్రూప్-ఏ నుంచి రెండో జట్టుగా పాకిస్థాన్ సూపర్-4కు అర్హత సాధించింది. దాంతో సూపర్-4లో భారత్‌తో మరోసారి పాకిస్థాన్ తలపడనుంది. ఆదివారం దుబాయ్ వేదికగా ఈ హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.

# కల్కి సీక్వెల్ నుంచి ఆ క్యారెక్టర్ ఔట్



ప్రభాస్ హీరోగా, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతి మూవీస్ నిర్మించిన కల్కి 2898 AD సినిమా పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. అద్భుతమైన విజువల్స్, మైతాలజి కాన్సెప్ట్, స్టార్ కాస్ట్ కలయికతో ఈ సినిమా గ్లోబల్ రేంజ్‌లో చర్చనీయాంశమైంది. ఇక ఈ చిత్రానికి సీక్వెల్ ప్లాన్ చేస్తూ మేకర్స్ ప్రీ ప్లాన్స్ రెడీ చేస్తున్నారు.అయితే, తాజాగా వచ్చిన అఫీషియల్ స్టేట్‌మెంట్ మాత్రం అభిమానుల్లో చర్చకు దారి తీసింది. కల్కి 2898%ూణ%లో కీలక పాత్ర పోషించిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే ఇకపై సీక్వెల్‌లో భాగం కాబోరని వైజయంతి మూవీస్ ప్రకటించింది. ఇది ఒక్కసారిగా టాలీవుడ్ వర్గాల్లో, బాలీవుడ్ మీడియాలో హాట్ టాపిక్ అయింది.వైజయంతి మూవీస్ సోషల్ మీడియా ద్వారా ఒక నోట్ విడుదల చేసింది. "సుదీర్ఘమైన ప్రయాణం తర్వాత కూడా మేము దీపికాతో భవిష్యత్ ప్రాజెక్ట్‌లో కొనసాగలేకపోతున్నాం. కల్కి 2898AD లాంటి సినిమా అనేది చాలా పెద్ద కమిట్‌మెంట్ అవసరం ఉన్నది. అందుకే మేము ఈ నిర్ణయం తీసుకున్నాం" అని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. దీపికా భవిష్యత్ ప్రాజెక్టులకి శుభాకాంక్షలు కూడా తెలిపారు.ప్రభాస్ తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణే, దిశా పటాని లాంటి భారీ కాస్ట్‌తో రూపొందిన మొదటి భాగం ఇప్పటికే పాన్ ఇండియా లెవెల్లో కలెక్షన్లతో రికార్డులు క్రియేట్ చేసింది. అలాంటి చిత్రంలో దీపికా లాంటి నేషనల్ స్టార్ ఇక సీక్వెల్‌లో లేరని చెప్పడం అభిమానులకు ఒక పెద్ద షాక్‌గా మారింది. ఇక ఇప్పుడు అందరి దృష్టి మేకర్స్ ఎవర్ని రీప్లేస్ చేస్తారన్న విషయంపైనే ఉంది.కొందరు ప్రముఖ బాలీవుడ్, సౌత్ హీరోయిన్ల పేర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కానీ ఇంకా అధికారికంగా ఏదీ వెలువడలేదు. నాగ్ అశ్విన్ విజన్, వైజయంతి మూవీస్ బలమైన ప్రొడక్షన్ విలువలతో సీక్వెల్ కూడా భారీ విజువల్ స్పెక్టకిల్ అవుతుందని ట్రేడ్ సర్కిల్స్ చెబుతున్నాయి. మొత్తానికి, కల్కి 2898AD సీక్వెల్పై ఉన్న హైప్ కి మధ్యలో దీపికా ఔట్ అవడం ఒక పెద్ద ట్విస్ట్ గా మారింది. కానీ మేకర్స్ తీసుకున్న నిర్ణయం వెనుక కారణం సినిమా భవిష్యత్‌కి మంచిదే అని భావిస్తున్నారు. ఇప్పుడు కొత్త హీరోయిన్ ఎవరనేది బయటకొస్తే సీక్వెల్ హైప్ మరింతగా పెరగడం ఖాయం.

# నష్టాలను అలా భర్తీ చేస్తున్నా హీరో మాత్రం తగ్గలే!



ఎంత పెద్ద స్టార్ సినిమా అయినా బాక్సాఫీస్ వద్ద అసలైన వసూళ్ల లెక్క అంత అన్నది ఎప్పటికీ మిస్టరీలాగే ఉంటుందేమో. పోస్టర్లలో వేసినంత ఫిగర్ అక్కడికే పరిమితమని...థియేట్రికల్ గా అంత ఉండదని పలువురు నిర్మాతలు అంటుంటారు. అదంతా కేవలం ప్రచారం వరకే పరిమితమంటారు. ఆ మధ్య ఓ తెలుగు బడా ప్రొడ్యూసర్ నోట కూడా ఇదే మాట వచ్చింది. ఆ లెక్క వేరు..మా లెక్క వేరు. అసలు లెక్క ఎంత? అన్నది మాత్రం ఏ నిర్మాత బయటకు చెప్పరని ఓపెన్ అయ్యారు. అప్పటి నుంచి పోస్టర్లలో వేసే నెంబర్లు ఏవీ నిజం కాదని ఓ ఐడియా ఏర్పడింది.అదంతా ప్రచారం కోసం చేసే డాబు తప్పు! దాని వెనుక ఎన్నో కారణాలుంటాయని అర్దమైంది. తాజాగా కోలీవుడ్ స్టార్ తల అజిత్ విషయంలో కూడా ఇదే అంశం చర్చనీయాంశంగా మారింది. అజిత్ గత సినిమా గుడ్ బ్యాడ్ అగ్లీ బాగానే ఆడింది. థియేట్రికల్ గా మంచి వసూళ్లు రావడంతో నిర్మాతలు సహా అంతా మంచి లాభాలు చూసినట్లు అంతా భావించారు. కానీ అసలు లెక్క ఇదని తెరపైకి వస్తోంది. గుడ్ బ్యాడ్ అగ్లీ బడ్జెట్ 200కోట్లుపైనే. వరల్డ్ వైడ్ థియేట్రికల్ గా 240 కోట్లకు పైగా రాబట్టినట్లు వికీ సమాచారంతో తెలుస్తోంది. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ లెక్క 153 కోట్లు అని వెలుగులోకి వచ్చింది. దీంతో థియేట్రికల్ గా ఈ సినిమా నష్టాలే మిగిల్చింది.కానీ ఓటీటీ మార్కెట్ కారణంగా సేఫ్ అయ్యారు. ఈసినిమా రైట్స్ ను 90 కోట్లకు పైగా కొన్నారు. ఆ కారణంగానే నిర్మాత థియేట్రి కల్ గా వచ్చిన నష్టాలను భర్తీ చేసినట్లు కోలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమా కంటే ముందు అజిత్ నటించిన మరో చిత్రం విదాముయార్చీకూడా రిలీజ్ అయింది. ఈ సినిమా బడ్జెట్ 185 కోట్లు. కానీ థియిట్రికల్ గా 134 కోట్లు రాబట్టింది. కానీ ఓ టీటీలో బిగ్ డీల్ జరిగింది. నెట్ ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని ఏకంగా 100 కోట్లకు కొంది.అలా వచ్చిన నష్టాలు ఓటీటీ డీల్ తో బ్యాలెన్స్ చేసారు. ఇలా రెండు సినిమాలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఆ సినిమాలకు అజిత్ కూడా భారీగానే పారితోషికం అందుకున్నట్లు తాజాగా వెలుగులోకి వస్తోంది. విదాముయార్చీ 100 కోట్లు తీసుకున్నాడని నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏకె 64 చిత్రానికి కూడా భారీగా పారితోషికం పెంచి ఛార్జ్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా బడ్జెట్ 300 కోట్లకు పైగానే ఉంటుందని... ఈ నేపథ్యంలో మార్కెట్ సహా బడ్జెట్ ఆధారంగానూ హైక్ చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. మరి ఈ ప్రచారంలో వాస్తవం తెలియాల్సి ఉంది.

# వెంకటరమణ కోసం మాలీవుడ్ అందమే అందమా!



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే సినిమా ప్రారంభోత్సవం జరిగింది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. అయితే ఈ సినిమా హీరోయిన్ ఎవరు? అన్నది ఇంకా ఫైనల్ కాలేదు. త్రిష, రుక్మిణీ వసంత్ పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ ఎవరూ ఫైనల్ కాలేదు. కానీ త్రిష మాత్రం ఎంపికయ్యే అవకాశాలు తక్కువనే అంటున్నారు. ఇప్పటికే వెంకటేష్ తో కలిసి సినిమాలు చేసిన నేపథ్యంలో మరోసారి ఆమెని ఎంపికపై అనాసక్తి వ్యక్తమవుతోంది.వెంకటేష్ సరసన ఆమె కంటే కొత్త భామ అయితే బాగుంటుందనే అభిప్రాయం తెరపైకి వస్తోంది. రుక్మిణీ వసంత్ పర్ఫెక్ట్ జోడీ అవుతుంది. మరి ఛాన్స్ ఉందా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం ఆ బ్యూటీ పాన్ ఇండియా సినిమాలతో బిజీ బిజీగానూ ఉంది. తాజాగా ఇదే రేసులో మాలీవుడ్ అందం సంయుక్తామీనన్ పేరు తెరపైకి వచ్చింది. గురూజీ ఈ బ్యూటీని తీసుకోవడానికి అవకాశం ఉందంటున్నారు. టాలీవుడ్ లో ఈ బ్యూటీకి తొలి అవకాశం ఇచ్చింది గురూజీనే. %-%భీమ్లా నాయక్%-% సినిమాకు గురూజీ నిర్మాతల్లో ఒకరిగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.ఆ సినిమా డైరెక్టర్ మరోకరు అయినా? అందులో హీరోయిన్ గా తానే ఎంపిక చేసాడు. అటుపై సార్ చిత్రంలో కూడా ఆయనే అవకాశం కల్పించారు. వెంకీ అట్లూరీ డైరెక్ట్ చేసినా ఆ కథను ఫైనల్ చేసింది. నిర్మాణ వ్యవహారాలు ఆయన అనుబంధ సంస్థలే చూసుకుంది. అలా గురూజీ సారథ్యంలో సంయుక్తా మీనన్ రెండు సినిమాలకు పనిచేసింది. కానీ నేరుగా త్రివిక్రమ్ దర్శకత్వంలో మాత్రం ఒక్క సినిమా కూడా చేయలేదు. ఈ నేపథ్యంలో వెంకటరమణలో సంయుక్తా మీనన్ ని తీసుకుంటున్నట్లు ఫిలిం సర్కిల్స్ లో గట్టిగా వినిపిస్తోంది. ఈ విషయాన్ని మేకర్స్ ధృవీకరిస్తే గానీ క్లారిటీ రాదు.ప్రస్తుతం సంయుక్తా మీనన్ క్షణం తీరిక లేకుండా బిజీగా ఉంది. తెలుగు, తమిళ్, హిందీలో ఏకకాలంలో సినిమాలు చేస్తోంది. డిసెంబర్ లో అఖండ 2తో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే పాన్ ఇండియా చిత్రం లో నటిస్తోంది. శర్వానంద్ కు జోడీగా నారీ నారీ నడుమ మురారీలోనూ నటిస్తోంది. విజయ్ సేతుపతి-పూరి సినిమాలో కూడా ఈ భామనే హీరోయిన్. ఈ సినిమాలన్నీ వచ్చే ఏడాది రిలీజ్ అవ్వనున్నాయి. సక్సెస్ అయితే అమ్మడు స్టార్ లీగ్లో చేరిపోతుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM